కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల మహాసభకు హాజరైన శ్రీ ముజిబుర్ రహ్మాన్, అట్టావా నుంచి ఆగస్టు 12న డాకాకు తిరిగి రాగలరని అనుకొంటున్నారు. అదే మహాసభలో పాల్గొంటున్న భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్ నుంచి ఈ సరికి రావల్సిందే చర్చల సరళిని ముజీబ్ తెలుసుకొని వుంటారు. భారత్—పాకిస్తాన్ చర్చలలో కూడా శ్రీ కేవల్ సింగ్ పాల్గొనివున్నారు భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హక్సర్ ఇప్పుడు డాకా సందర్శించ వచ్చుననికూడా చెప్పబడుతున్నది.

పాకిస్తానీ కేంద్ర ప్రభుత్వ పనివారలను, విడిపోయిన కుటుంబాల ను, పశ్చిమ పాకిస్తాన్ వాసుల మనే పత్రాలు కలవారిని బాంగ్లాదేశ్‌నుంచి రప్పించుకోడానికి పాకిస్తాన్‌అంగీకరించ గలదని పాకిస్తాన్ 'టైమ్స్' పత్రిక' వెల్లడించింది. బాంగ్లాదేశ్‌లోని మిగతా పాకిస్తానీ గురించి ఢాకా ఇస్లామాబాద్‌లు, సరాసరి చర్చించుకోవాలని ఇస్లామాబాద్ అభిప్రాయపడుతున్నదట. బాంగ్లాలోని 2, 60, 000 మంది పాకిస్తానీలు పాకిస్తాన్‌కు వెళ్ళదలుచగా 50,000 మందిని మాత్రమే తీసుకోడానికి ఇస్లామాబాద్ సిద్ధపడుతున్నట్లు ఈ విధంగా విదితమైంది.

వార్తాపత్రికలలో ఉద్యోగుల తొలగింపు: జర్నలిస్టుల ఖండన

బొంబాయి, ఆగస్టు 11: న్యూస్ ప్రింటులో 30 శాతం కోత విధింపు జరిగిందనే వంకతో తమ సిబ్బందిలో 30 శాతం మందిని ఉద్యోగాల నుండి నిర్బంధంగా తొలగిస్తూ 'జన్మభూమి' గ్రూపు పేపర్ల యాజమాన్యం — సౌరాష్ట్ర ట్రస్టు తీసుకొన్న చర్యను ఇక్కడ వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం ఖండించింది.

ఇతర యాజమాన్యాలు గూడా ఇదే విధమైన చర్యకు పాల్పడకుండా పుండేందుకు సౌరాష్ట్ర ట్రస్టుచే ఈ చర్యను విరమింపచేయాలని పారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరాము.

అగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషన్ చట్టానికి సవరణ

పార్లమెంటుసభ్యుల హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పోటీ లేకుండా బోటాబోటి రైతులు, వ్యవసాయకూలీలు ఋణాలు పొందుటకు వీలుగా వ్యవసాయ రీ ఫైనాన్సు కార్పొరేషన్ చట్టము సవరణ యత్నమునకు సభ్యులు నేడు హర్షం వెలిబుచ్చారు.

ఇందుకు సంబంధించిన బిల్లును ప్రతిపాదించిన ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహతి ప్రభుత్వం చిన్నరైతులకు 42 ఏజన్సీలు, బోటాబోటి రైతులకు వ్యవసాయ కూలీలకు 41 ఏజన్సీలు ఏర్పాటు చేయదలచట్లు చెప్పారు.

శ్రీ కె. సి. హల్దార్ (సి.పి.ఐ.— ఎం.) చిన్నరైతులను వడ్డీ వ్యాపారస్తుల బంధాల నుండి విముక్తి చేయాలని కోరారు.

ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం చిన్నరైతులకు గొప్ప సేవ చేసింది అయిందని శ్రీ దర్బారా సింగ్ (కాం) అన్నారు.

సారస్వత సంఘాల ప్రారంభోత్సవం

పూతలపట్టు, ఆగస్టు 11: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంధ్ర, ఆంగ్ల హిందీ సారస్వత సంఘాల ప్రారంభోత్సవం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు శ్రీ శంకరరెడ్డి, శ్రీ కె. సభా ప్రసంగించారు. (సభాపదుశ్శాలువతోను, అర్థమాల పదభార్గతోనూ ప్రధానోపాధ్యాయుడు సన్మానించారు. అంతకు ముందు శ్రీ కె. లింగన్న శ్రీ సభాను సదస్యులకు పరిచయం చేశారు. శ్రీ ఎ. శ్రీరాములు రెడ్డి వందన సమర్పణ చేశారు.

ఉద్యోగులు— ఉద్యోగాలు

హైదరాబాద్, ఆగస్టు 11: నెల్లూరు జిల్లా రోగూడూరు హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ తహసిల్దారు శ్రీ పి. వి. రమణయ్య సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటుగా నియమితులయ్యారు.

* * *

కర్నూలులోని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టరు (వ్యవసాయం) శ్రీ వి. వీరభద్రరావును శ్రీ రాకుంటాకి వ్యవసాయశాఖ అసిస్టెంట్ (గ్రాడ్ ప్రోగ్రామ్) డైరెక్టరుగా బదిలీ చేశారు.

* * *

కాకినాడలో మత్స్య పరిశ్రమశాఖ అసిస్టెంట్ డైరెక్టరుగా వున్న శ్రీ ఎం. వై. గోవర్ధన్‌ను నెల్లూరుజిల్లా (పురికాట్ సరస్సు)కు మత్స్యపరిశ్రమశాఖ అసిస్టెంట్ డైరెక్టరుగా బదిలీ చేశారు.

అనంతపురంలో ఎన్‌టిఆర్. సాంస్కృతిక కేంద్రం

అనంతపురం, ఆగస్టు 10: ఇక్కడ ఎన్.టి.ఆర్. సాంస్కృతిక కేంద్రానికి యిటీవల శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా లలిత కళా పరిషత్ ఆవరణలో జరిగినసభకు శ్రీ ఎస్. కె. విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. శ్రీ మిక్కిలినేనికి సన్మానం జరిగింది. శ్రీ టి. అశ్వర్థ నారాయణ సన్మాన పత్రాన్ని చదివారు. లలిత శ్రీ పి. పాండురంగమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. పి. రంగనాయకులు తదితరులు ఉపన్యసించారు. (స్వ. వి.)

దేశం అంతటికీ సేవ: పేక్ అబ్దుల్లా సంకల్పం

శ్రీనగర్, ఆగస్టు 11: ప్రజల కోరికపై ఇకముందు దేశమంతటికీ తన సేవలను అందించబోతున్నట్లు షేక్ అబ్దుల్లా మొన్న రాత్రి ఇక్కడ చెప్పారు. ఇటీవల తాను బరోడా, అహమ్మదాబాదు, బొంబాయిలను సందర్శించి నప్పుడు ప్రజలు తన ప్రసంగాలను ఎంతో శ్రద్ధతో విన్నారని, మసీదులలోనే గాక చాలమంది హిందువులు గూడా తన నాయకత్వాన్ని కోరారని అయన చెప్పారు.

తనను పదవినుండి తొలగించి 20 ఏండ్లు జరిగిన సందర్భంగా ప్లెబిస్సైట్ ఫ్రంట్ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాలు చెప్పారు.

అయితే తాను స్వీకరిస్తున్న కొత్త బాధ్యతలు మన కాశ్మీర్ ప్రజల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేయవని ఆయన చెప్పారు.

భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరస్పరమైనవి గానవి, సంపన్నులు — పేదల మధ్యవున్న తేడాలే అనలు సమస్యలని శ్రీ అబ్దుల్లా చెప్పారు. భారతీయ ముస్లిములు తమ సమస్యలను మతానతరమైన పద్ధతిలో పరిష్కరించటానికి ప్రయత్నించరాదని ఆయన కోరారు.

పాత కాంగ్రెస్ కార్యవర్గానికి మరొక సభ్యుని నియామకం

కొట్టాయం, ఆగస్టు 11: కేరళ పాత కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. శంకరనారాయణన్ పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడుగా నియమింపబడ్డారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా ఈ నియామకం చేశారు.

ఆకాశవాణి ఇంజనీరింగ్ సిబ్బంది చేమూకవుమ్మడి సెలవు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఆగస్టు 15వ తేదీన మూకవుమ్మడిగా కాజువల్ లీవు తీసుకొనాలని దేశవ్యాప్తంగా ఆకాశవాణి కేంద్రాలలో పనిచేసే 1800 మంది నాన్‌గెజిటెడ్ ఇంజనీరింగ్ సిబ్బంది నిశ్చయించారు.

తగ్గించిన శంపుదినాలను తిరిగి పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. అఖిలభారత రేడియో నాన్—గెజిటెడ్ ఇంజనీరింగ్ ఉద్యోగులసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కె. యన్. సిమా పత్రికలవారికి ఈ విషయం తెలియజేశారు.

ప్రతిపక్షాలన్నింటి రద్దు: ఎస్. ఎస్. పి. వైఖరి

లక్నో, ఆగస్టు 11: ప్రతిపక్షాలన్నింటిని రద్దుపరచి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా నిలవగల ఒక కొత్త పార్టీని ఏర్పాటు చెయ్యాలని సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రామసేవక్ యాదవ్, శ్రీ రాజనారాయణ్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. బి. గుప్తను, డి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకొన్న మీదట వారు ఆ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

వివాహము

శ్రీ కామిశెట్టి ఆదిశేషయ్యగారి (ప్రభుత్వ జూనియర్ కాలేజిదాత) దత్త కుమారుడు శ్రీ వెంకటకృష్ణారావుకు, శ్రీ మంకు సురేంద్ర నారాయణగారి కుమార్తె మనవర్మతకు తేది 5—8—73 న నెల్లూరులో వివాహము అతివైభవముగా జరిగినది.

స్వాగతం

దీప్తి ఇంటర్‌నేషనల్

దేశోద్ధారకులు

ఈస్టమన్‌కలర్

మా శ్రీలక్ష్మీరంగా పిక్చర్ ప్యాలెస్, కడప-లో

20 వ, వారం

దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్న సందర్భంగా నేటి ఉదయం మాచే జరుపబడుతున్న ఉత్సవానికి విచ్చేయుచున్న నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, నిర్మాతలకు, పంపిణీ దారులకు



ఇంతటి ఘన విజయానికి కారకులైన ప్రేక్షక మహాశయులకు మా హృదయపూర్వక అభినందనలు

ఇట్లు

శ్రీలక్ష్మీరంగా పిక్చర్ ప్యాలెస్, (70 MM.)
కడప

ప్రకటన

కమ్మపరం బాలూకా కేంద్రాలు గ్రామ నివాసస్థుడు కానిశాల పోలిరెడ్డి గారి కుమారుడు కోటిరెడ్డి తెలుగుకోలంపిన వారి [illegible] అందుమూలంగా తెలియజేస్తే [illegible]

నాకు నారాయణరెడ్డి అనే పేరు గల వ్యక్తి: మూగ చెముడు లవిడే అయినట్టిన్నీ బహుపాపిష్ఠుడైనట్టిన్నీ కలవాడు. వయస్సుగల పోరకుడుకున్నాడు. మాటి హిందూ అవిభక్త కుటుంబము. కుటుంబాస్తి కలదు. నా సోదరుడుమ్మా పేరు కలిగి వివరించుచున్నాను. నాకు స్థితితో నా ఎదోరులు కొంతమంది నా కుటుంబము విచ్ఛిన్నపర్చుటకున్నూ కుటుంబాస్తికి నష్టం కలుగజేయుటకున్నూ పాలం పాంచే పుద్దేశ్యంతోను మమారు నెల రోజుల క్రిందట నా సోదరుని నా యింటిలో నుండి తీసుకొని వెళ్లినారు. నా సోదరునివల్ల కుటుంబాస్తికి లాలాపీగా అనగా అన్యాక్రాంతం పాంచే ప్రయత్నములు జరుగుచున్నట్లు స్పష్టముగా తెలిసినది. ఏలా వారాయణరెడ్డి వారా యే విధంగానైనా కుటుంబాస్తి అన్యాక్రాంతం పాందేయడం సదరాస్తి యంతెట్టి హక్కుగా సంక్రమించవలసిన యిందు మూలముగా తెలియజర్చుటకైనది.

ఇట్లు,
కానిశాల కోటిరెడ్డి,
కేంద్రాలు. 10.8.73.

గంటల పంచాంగం

ప్రమాదిసం. శ్రావణ శుద్ధ చతుర్దశి 1973 ఆగస్టు 12 ఆదివారం శుద్ధ చతుర్దశి (పూర్తి), ఉ. షా. రా. 9–17, వర్జ్యం రా. 1–38 ల 3–22 కు. 1973 ఆగస్టు 13 సోమవారం శుద్ధ చతుర్దశి ఉ 6–27, శ్రవణం రా. 11–24, వర్జ్యం రా. 3–40 ల 5–22 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

ప్రమాది సం. శ్రావణ శుద్ధ చతుర్దశి
ఆదివారం

ద్రవ్యోల్బణం: ప్రభుత్వ చర్యలు

దేశంలో ద్రవ్యోల్బణం పత్తిడులను తగ్గించడానికి అంతు లేకుండా పెరిగిపోతున్న ధరలను అరికట్టడానికి ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ మొన్న లోక్‌సభలో కొన్ని చర్యలను ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయంలో రు. 400 కోట్ల మేరకు తగ్గించి ప్రణాళికేతర పథకాలలో పొదుపు సాధించడము, ఆహార ధాన్యాలను, వంట నూనెలు మొదలైన నిత్యావసర పదార్థాలను దిగుమతి చేయడం వీటిల్లో ప్రధానమైనవి. ద్రవ్యోల్బణపు పత్తిడులకు గురియై అధిక ధరలతో ప్రజలు దింతోకాలంగా అవస్థలు పడుతున్నా చీరు కుట్టని ప్రభుత్వము, ఇప్పటికైనా పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్నందుకు సంతోషం.

ద్రవ్యోల్బణము, ధరల పెరుగుదల వీటికి ముఖ్యకారణము ప్రభుత్వ లోటుదారీ ద్రవ్య విధానమేనన్నది అందరూ అంగీకరించినదే. ఈ లోటుదారీ ద్రవ్య విధానాన్ని వీలైనంత తక్కువ స్థాయిలో వుంచుతామన్న ప్రభుత్వ వాగ్దానాలు, వాగ్దానాలుగానే మిగిలిపోతున్నాయి. 1972–73 లో రు. 175 కోట్ల మేరకు లోటుదారీ ద్రవ్యాన్ని పరిమితం చేసివుంచాలని ఆశించగా అది రు. 800 కోట్ల పైచిలుకు అయింది. 1973–74 లో రు. 85 కోట్ల మేరకు పరిమితం చేయాలనుకోగా ఇప్పటికి రు. 340 కోట్లు దాటింది. వర్తమాన సంవత్సరం పూర్తి అయ్యేసరికి అది ఎంతకు పెరుగుతుందో తెలియదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెటులు రెండూ కలిపి సుమారు 7, 8 వేల కోట్ల రూపాయలు వుండగా ఇప్పుడు ప్రభుత్వం తలపెట్టిన రు. 400 కోట్ల పొదుపు ఏ మూలకు? పైపెచ్చు అతివృష్టి, అనావృష్టి మొదలైన ఈతిబాధలు సంభవిస్తే, ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరగక తప్పదు. నిరుడు అదే జరిగి, రాష్ట్రాలకు సహాయ కార్యక్రమాల క్రింద కేంద్రం కొన్ని వందల కోట్లు ఇవ్వవలసి వచ్చింది. ఆదీగాక కేంద్ర ఉద్యోగుల మూడవ వేతన సంఘ సిఫార్సులు ఈ ఏడు అమలు జరుపవలసి వస్తే, దానికి దాదాపు 150 కోట్లు, ఆహార ధాన్యాల దిగుమతులకు మరో కొన్ని వందల కోట్లు ఖర్చు తప్పదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం విందులు వినోదాలు ప్రయాణ భత్యాలవంటి చిల్లర ఖర్చులు, ప్రణాళికేతర వ్యయం మాత్రమే గాకుండా ప్రణాళికా పథకాలనుకూడా బాగా కుదించి వ్యయంపై పూర్తి అదుపు చేపట్టకపోతే ద్రవ్యోల్బణము అనుకున్నంత తగ్గే అవకాశం వుండదు.

పోతే ధరల విషయంలో ద్రవ్యోల్బణము ఒక్కటేగాదు, పారిశ్రామికంగా, వ్యావసాయికంగా వుత్పత్తి పడిపోవడం, అయిన ఉత్పత్తికూడా సరిగ్గా సంపిణీ కాకపోవడం ధరల పెరుగుదలకు కారణం. గుప్త ధన ప్రభావము కూడా వీటిపై వుండివుండవచ్చు. ఆహార ధాన్యాలు ఇతర అవసర పదార్థాలు దిగుమతి చేసుకున్నా, దేశంలో ఉత్పత్తిని పెంచుతూ, ఉత్పత్తి అయిన సరుకు దాని పంపిణీ పూర్తి అదుపు చేజిక్కించుకొని ఆ యంత్రాంగాన్ని పటిష్టంగా నిర్వహించ గలిగినప్పుడు ధరలను కనీసము ఒక స్థాయిలో అదుపుచేయడం సాధ్యం కావచ్చు. ఇది లేకుండా ఏమిచేసినా నేలవిడిచిన సామే.

శ్రీ చవాన్ అవసరమైతే ఇంతకన్న తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. పరిస్థితివిబట్టి తీవ్రమైన చర్యలు అవసరమే కావచ్చు. ఏ చర్యలు తీసుకున్నా సాధ్యమైనంత త్వరగా దేశ ఆర్థిక పరిస్థితి, సామాన్య మానవుని జీవన స్థితి మెరుగుపడాలి.

ఆస్తులను పరాధీనం చేయకుండా ఎం.జి.ఆర్.కు నోటీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఆదాయపు పన్ను చెల్లించ నందుకుగాను సినీ నటుడు, అన్నా డ్రా. ము. క. నాయకుడు శ్రీ ఎం. జి.రామచంద్రన్ బల్మానాను, దానిపై వడ్డీని విధించడం జరిగిందని లోక్ సభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కే. ఆర్. గణేష్ నిన్న తెలిపారు.

శ్రీ ఎం. జి. ఆర్. తన ఆస్తిని పరాధీనం చేయకుండా నిలోధించేందుకుగాను నోటీసు కూడా జారీ చేయడం జరిగిందని శ్రీ మధూలి మాయీ (సో) ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానంలో మంత్రి చెప్పారు.

పరిష్కారం కోసం ఎం. జి. ఆర్. పెట్టుకున్న అర్జీ ఆదాయపు పన్ను కమీషనర్ పరిశీలనలో వుంది. ఈ లోగా శ్రీ ఎం. జి. ఆర్. పాత బకాయిలను వాయిదాలలో చెల్లిస్తున్నారు.

వాయిదా మొత్తాన్ని పెంచమని కూడా ఆయనను కోరడం జరిగినదని మంత్రి చెప్పారు.

వస్త్రాల ధరలను 30 శాతం పెంచాలని జాతీయ వస్త్ర సంస్థ తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వయలార్ రవి నిరసన తెలిపారు. వస్త్రాల ధరలను 1972 స్థాయికి తీసుకువస్తామని వాణిజ్యమంత్రి సభకు ఇచ్చిన హామీని ఈ నిర్ణయం వమ్ము చేస్తోందని ఆయన అన్నారు.

రాజ్య సభలో విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్, 5వ ప్రణాళికలో తల పెట్టిన విద్య సంస్కరణల గురించి ప్రస్తావించారు.

విద్యార్థులకు సాధారణ విద్యా బోధన సెకండరీ స్థాయిలో ఆగిపోయి, అక్కడినించి ప్రత్యేక విద్యా విభాగాల అధ్యయనం ప్రారంభమయ్యేలా కొత్త విద్యావిధానం రూపొందించబడుతుందని ఆయన చెప్పారు.

విద్యావిధానంపై డా: వి. పి. దత్ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చలో కలుగ జేసుకుని, మంత్రి ఈ విషయం చెప్పారు. డా: దత్ తమ తీర్మానంలో ఉన్నత విద్యకు విద్యార్థులను తెలివి తేటలు ప్రాతిపదికనే ఎంపిక చేయాలని, బలహీన వర్గాలకు విద్యావకాశాలు పెంచాలని, పాలిటెక్నిక్, వృత్తి విద్యా సంస్థలు మరి కొన్నిటిని ప్రారంభించాలని, వున్న వాటిని పటిష్ఠం చేసి పునర్వ్యవస్థీకరించాలని కోరారు. అయితే శ్రీ దత్ తమ తీర్మానాన్ని తరువాత ఉపసంహరించుకున్నారు.

ఉన్నత విద్యాభ్యాసానికై "నేతాజీ జాతీయ అకాడమీ,, అనే సంస్థను నెలకొల్పవలసిందిగా పశ్చిమబెంగాల్ సోషలిస్టు సభ్యుడు ప్రొఫెసర్‌గుప్తా తాము లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఒక అధికార బిల్లులో కోరారు.అటువంటి సంస్థను ప్రారంభించడం చట్టబద్ధం గానీ, రాజ్యాంగపరంగా గానీ, సాధ్యం కాదని విద్యాశాఖసహాయ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ తెలిపారు.

ఈ బిల్లుకు సభలో బాగా మద్దతు లభించింది. దీనిపై చర్చ ఇంకా పూర్తి కాలేదు.

విద్య, అనేది రాష్ట్రాలకు సంబంధించిన విషయమని, కావాలంటే కేంద్ర పాలిత ప్రాంతంలో అటువంటి అకాడమీనిప్రారంభించ వచ్చునని మంత్రి అన్నారు. పాటియాలాలో నేతాజీ పేరుతో జాతీయ క్రీడా సంస్థ వున్నదని, దానికిఅనుబంధంగా దేశంలో మరో అయిదు సంస్థలను నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు.

ధరలు తగ్గాలి!
ధరలు తగ్గాలి!
ధరలు తగ్గాలి!
తగ్గాలి!

అధిక ధరలు తగ్గాలి!!

'ధరలు పెరిగిపోతున్నాయి! ధరలుతగ్గాలి! తగ్గించాలి!' అని ప్రజలంతా ముక్తకంఠంతో అంటున్న మాట! 'ధరలను ఎలా తగ్గించాలి? ధరలను పెరగకుండా ఎలా నిరోధించాలి?....' ఇది వో పెద్ద సమస్య—

అయితే, ఇటీవల సి. పి. ఐ. జరుపుతున్న ఆందోళనా చర్యలు 'ధరల తగ్గుదలకు ఉపయోగిస్తాయా?' అని అడిగితే ప్రజలిలా అంటున్నారు....

* ఒక గృహిణి:

'ధరలు పెరుగుతున్నమాట వాస్తవమే! కానీ, ఇలా దుకాణాల మీదపడి తక్కువ ధరలకు అమ్మిస్తే.... ధరలు తగ్గటంమాట అలావుంచి, సరుకు దొరక్కుండాపోవటం జరుగుతోంది! ఈ ఉద్యమం లక్ష్యం మంచిదయినా, ఫలితం మాత్రం దుష్ఫలితమే వస్తుంది....

* ఒక చిన్న వ్యాపారి:

'ధరలు తగ్గించి అమ్మాలి అంటే... ఇదేమన్నా.... మా పాలాల్లోనో, తోట్లోనో పండిన వంటా ఏమిటి? మేము మాకంటే పెద్దపెట్టుబడుల దగ్గర కొని, దానిమీద లాభం వేసుకొని అమ్ముకుంటాం! మేము రూపాయికి కొనుక్కొచ్చి అర్ధరూపాయికి అమ్మడానికి....మాదగ్గర శక్తి మనియా బ్లాకుమణీ ఉందంటూరాపంటే? అందరితోపాటు మేమూ పన్నులుపడి ఉంటాం! అసలు, సరుకులే అమ్మం!

* రిక్షా వాలా:

అసలు గోర్నమెంటూ,ఈపోలీసోళ్ళు కలసి.... మాకు కూడా కేజుండా చేసిస్తారు గావాల్సు!.... నాకు మీలాగా బియ్యం....బస్తాలు బస్తాలు కొనేసుగదండి! ఏరోజారోజు కొంటాంగందా! ఈ పార్టీవోళ్లుఇట్టా గోంపేస్తే.... మాఇంటికాడ పిల్లకాయలు అసలు బియ్యం అమ్మనేలమ్మను అంటుందాడు!...ఆయన అమ్మటం మానేస్తే.... మాగతేంటో! ఈ పార్టీవోళ్లిస్తారా? మీరు ఇస్తారా?....

* ఒక పెద్ద వ్యాపారి:

ఈ రోజుల్లో వ్యాపారమ్మంటే మహాలేలికై పోయిందండీ!.... మేము నిన్ని అన్నలు పడుతున్నామో ఎవరికీ అక్కర్లేదు!.... ధరలు తగ్గిస్తదానికీ, పెంచిందదానికి మాచేతుల్లో 'స్విచ్‌ఆన్' ఉందా ఏంటి?....మార్కెట్ ఎట్లాపోతే అట్లాపోతాం!....మా దుకాణాలమీద, గోడవున్‌మీదపడి.... దుర్జన్యం చేసే...ఈ కార్యకర్తలు....గవర్నమెంటు గోడవున్‌ల మీద పడమనండి! కలెక్టర్‌గారి ఆఫీసుకి వెళ్లి, ఆయనకి చెప్పి, నిల్వలను విడుదల చేయించమనండి! ధరలు అవే తగ్గుతాయి!.. అసలు.... మా బాధలు గురించి ఆలోచించే వాడుడు ఏడి? మేము ఎన్ని టాక్సులు, ఎన్ని ముడుపులు కడుతున్నామో... ఎన్ని తిప్పలు పడుతున్నామో.. మీలాంటివారికి దొరుకొని ఏడిచే అదృష్టం కూడా లేదు మాకు!....

* మరొక వర్తకుడు....

ఈ రోజుల్లో వ్యాపారం చెయ్యడం కంటే... దొంగతనం చేసుకొని బ్రతకడంలో సుఖం, అదుక్కొని తినడంలో 'డిగ్నిటీ' ఉన్నాయి సార్! మా కొట్ల మీద కమ్యూనిస్టులువడి.... మా సరుకులు తీసి అమ్ముతూంటే.... 'అయ్యో పాపం!' అనేవారు లేరు! వాళ్లు అమ్మటం వరకే వదిలిపెడుతున్నారు.... దోచుకుంటే మాత్రం భోపేడుముంది?... మాకు రక్షణ వీముంది?.... ఇది యిలా కొనసాగితే— మేము దుకాణాలు మూసేయక తప్పదు!

* ఒక చదువుకున్న గృహిణి:

మీరు అవున్నా, కాదన్నా....నాదొక్కటే మాట! ధరలు తగ్గాలంటే....గృహిణులంతా కలసి....సరుకులు కొనడం మానేయాలి!.... ఈ కమ్యూనిస్టు కార్యకర్తలు.... 'సరుకులు కొనవద్దు' అనే నినాదంతో.... దుకాణాల దగ్గర ధర్నా చెయ్యాలి!....

కానీ, ఈ రకంగా దుర్జన్యం చేస్తే.... సరుకు దొరక్కుండా మాయ వయిపోయే అవకాశాలు ఎక్కువ!

* ఒక గృహిణి:

ఈ అధిక రరలకు కారణం వ్యాపారస్తులుకాదు! ప్రభుత్వమే! ప్రభుత్వం చేసే.... అవకతవకల వల్లనే ధరలు యిలా పెరిగి పోతున్నాయి! రూపాయి నిలువ పడిపోతోంది! 'ధరలు తగ్గించడం' అనే పని ప్రభుత్వం తప్ప మరొకరు చెయ్యలేరు!....

[జి. ఎఫ్]

కొచ్చిన్, ఆగస్టు 10: ఎర్నాకులంవద్ద రెండు కుటుంబాలమధ్య జరిగిన తగాదాలో ఒక వ్యక్తి మరణించాడు. మరో నలుగురికి కత్తిపోటుగాయాలు తగిలాయి.

ప్రపంచ ధన విపణులలో అయోమయం డాలరు. పౌనుల బలహీనతలు

డాలరు స్థిమితంగా ఉండేదాక అంతర్జాతీయంగా కొన్ని వాణిజ్య, ఆర్థిక సమస్యలు తీరవని రచయిత వాదిస్తారు.

డాలరు, పౌనులు విలువలుపడిపోతూ ఉండటంప్రపంచ ధనవిపణి లేక మనీ మార్కెట్టు అస్థిమితతని మరింత నిరూపిస్తోంది.

1971 డిసెంబరులో ప్రపంచంలోని ముఖ్యమయిన కరెన్సీల విలువలని మార్చి వేశారు. ఇది జరిగిన సమావేశాన్ని "స్మిత్సోనియన్" సమావేశం అంటారు. అప్పుడు డాలరు విలువని పశ్చిమ జర్మనీ డాయిట్స్‌మార్క్ విలువకి పోలిస్తే (35) శాతం తగ్గించారు.

అప్పటిమంచి బ్రిటిషువారుమనలిన సమారు (17) శాతం పడిపోయింది. జూలాయి 1973లో ఒక్కరోజులో పౌనుని విలువ(2) శాతం పడి పోయింది.

దీనంతటినీ బట్టి బ్రిటను, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉందని తెలుసుకొనవచ్చు. ప్రపంచ ధనవిపణిని నిలకడ పరిస్థితికి తీసుకురావటానికి చెయ్యవలసినది, చెయ్యగలిగినది ఏమిటి?

ఈ ప్రశ్నకి సమాధానం వెదికేముందు డాలరు బలహీనతని గురించి కొంత ఆలోచించాలి. ఈ బలహీనత 1960 ప్రాంతాలలో బాగా బయటపడింది.

ఏదో ఒక దేశం కరెన్సీ సుస్థిరంగా ఉంటే తక్కిన దేశాల కరెన్సీని దీనితో పోల్చి చూస్తూ ఉండవచ్చు. 1914 దాకా బ్రిటిషు పవును (స్టర్లింగ్) కి ఈవిధమైన స్థితి ఉండేది.

బ్రెట్టన్ ఉడ్స్

'1944 లో జరిగిన బ్రెటన్‌ఉడ్స్ సమావేశంలో డాలరునే ప్రపంచంలో ఎన్నో దేశాలు ప్రధానమయిన కరెన్సీగా స్వీకరించాయి.డాలరుబంగారంతోమారేది. అ. సం. రా. ఆర్థిక వ్యవస్థ బలం దాని మీద నిలబడి ఉండేది. 1950–60 కాలంలో పాశ్చాత్య దేశాల ఆర్థికాభివృద్ధి, వాణిజ్యంలో పెరుగుదల, ప్రజల జీవన ప్రమాణాలు అధికం కావటం బ్రెట్టన్ ఉడ్స్‌సమావేశంలో తేలిన పద్ధతుల మీద ఆధారపడినవే అనవచ్చు.

1960ప్రాంతంలో ఇదంతామారటం మొదలయింది. అ. సం. రా. లో ద్రవ్యోల్బణం ఎక్కువ అయింది. ఆ దేశం "వెల్లింపుల మిగులు" లో కొరతలు ఏర్పడ్డాయి.విదేశాలకి చేసిన పెద్ద సహాయ కార్యక్రమాల వలన డాలరు అక్కడక్కడ చేరుకు పోయాయి. ప్రపంచ ద్రవ్య మారక సంస్థలలో డాలరు విలువ పడిపోవడం ప్రారంభించింది. డాలరు అందరికీ కావలసిన కరెన్సీగా నిలువలేక పోయింది.

కాగితం డబ్బు.

1971, ఆగస్టు నెలలో అధ్యక్షుడు నిక్సన్ డాలరు బంగారు మారకంపద్ధతిని రద్దు చేశారు. డాలరు ఇష్టం వచ్చినట్లు ప్రపంచ ధనవిపణిలో "తేలి" వస్తున్నారు. (అంటే, తక్కిన కరెన్సీలతో పోల్చి చూస్తే డాలరు మారకం విలువ ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుందన్న మాట) అప్పటి నుంచి ఎన్నో దేశాలు బ్రెట్టన్ ఉడ్స్ పద్ధతి వంటి దానినే ఒక దానిని సృష్టించటానికి ప్రయత్నిస్తున్నాయి కాని సవలం కాలేక పోతున్నాయి. డాలరు ఇంకా పడిపోతోంది. రెండుసార్లు విలువ తగ్గించటం జరిగింది. బంగారు, రాగి, జింకు,ఇతర పదార్థాల మీద పెట్టుబడి మోజు పెరుగుతోందంటే "కాగితం డబ్బు" మీద ప్రపంచంలో అంతనమ్మకం కురరలేదని స్పష్టం అవుతోంది. ఈ గొడవలలో డాలరుతోబాటు పవును విలువ కూడా పడిపోతోంది.

డాలరు బలహీనతవంగతి ఇలాగ ఉండగా అమెరికాలో రాజకీయాలు కూడా వాటి ప్రభావం చూపిస్తున్నాయి. "వాటర్ గేటు" గలభా నిక్సన్ అధికారాన్ని తగ్గిస్తోంది. డాలరు బలాన్ని పెంచటానికి ఆయనకు ఎంత స్వాధీనత ఉందో అంచనా వెయ్యటం కష్టం.స్విట్జర్లాండు,జర్మనీ, ఫ్రాన్సు దేశాల కరెన్సీల కోసం డాలరు అమ్మటం అధికం అవుతోంది.

మొత్తంమీద ప్రపంచంలో ఆర్థికంగా అస్థిమితత పెరిగి పోతోంది. బ్రిటిషు ప్రధానమంత్రి శ్రీ హీత్ విధానాలని అక్కడి కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి కనుక పవును పరిస్థితి కూడా బాగా లేదు.

-బ్రిటన్, అమెరికాల కరెన్సీల విలువలు "తేలుతూ" ఉన్నంతకాలం వాటి విలువలు పడిపోతూ ఉంటాయి. అంటే, ఈ దేశాల దిగుమతుల ఖర్చులు పెరిగి అంతరాగికంగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అమెరికా పెట్రోలు తప్ప తక్కిన వాటిని అంతగా దిగుమతి చేసుకొనడు కనుక ఆ దేశానికి పరవాలేదు. కాని బ్రిటన్ ఎంతో ముడిసరుకు దిగుమతిచేసుకోవాలి.

ఇదంతా చూస్తే "బ్రెట్టన్‌ఉడ్స్" పద్ధతి వంటిది మరొకటి అవసరం అని తెలుస్తుంది. దీని సృష్టికి "ఇంటర్ నేషనల్ మానిటరీ ఫండ్" (అంతర్జాతీయ ధన నిధి) తోడ్పడగలదు. ఈ సంస్థవారు డాలరు బదులు మరొక మారకం సాధనాన్ని తయారు చేసుకావచ్చువనుకుంటున్నారు. ఈ విధంగా ప్రపంచంలో ఆర్థిక స్థిమితం పెరుగుతుంది.

రోమే సెప్టెంబరులో కీన్యా (తూర్పు ఆఫ్రికా దేశం) రాజధాని నయిరోబీలో ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ సమావేశం జరుగబోతోంది. మరీ స్వేచ్ఛగా తేల్చకుండా కరెన్సీల విలువలని, తీరువడి (అవసరమయితే) నిర్ణయించే పద్ధతి బాగా ఉంటుందని కొందరి నమ్మకం. ఇదే వెలలో టోక్యో లో "గాట్" (వాణిజ్యం, ధరలు మొదలయిన వాటికి సంబంధించిన సమావేశం జరుగాలి. ఈ సమావేశంలోకొత్త దోరణులువెలువడవచ్చు.

ఏది ఏమయినా అమెరికా ఆంతరాగిక పరిస్థితి చక్కపడే దాకా అందరికీ తగిన పరిష్కార మార్గం దొరుకదనిపిస్తుంది. జర్మనీ, జపాన్, ఫ్రాన్స్ దేశాల పైఖరి ఏమిటోకూడాతెలియాలి.(స్టా.వ్యూ)

డేవిడ్ రీస్

మాఊరిసమస్య

స్కూల్లనె బ్లాక్ మార్కెట్

(10 రూ.లు బహుమతి పొందిన లేఖ)

మా ఊరి హైస్కూలులో నోట్ పుస్తకాలు బజారు రేటు కన్నా ఎక్కువ రేటుకి అమ్ముతున్నారు.

ఎమ్. కృష్ణమూర్తి, కేరళ్ ఎం. ఎం. శేషయ్య, కొత్త బస్టాండు, ద్రోణాచలం (కై. స్టే.) కర్నూలు జిల్లా.

సౌకర్యాలులేని గ్రామం

చుట్టుప్రక్కల గ్రామాలకు కేంద్రమైన మా గ్రామంలో పోస్టాఫీసుగాని, ఆసుపత్రిగానీ కనీసం మరుగుదొడ్డిగానీ లేదు. కాలేజీలు తిరిగివచ్చినవారికి కాలక్షేపం కావడం కష్టంగావుంది.

పి. జగ్గారావు, నారాయణపురం, కొత్తూరు (పో) ఎలమంచిలి (తా) విశాఖ (జి).

దినఫలం

12–8–1973 ఆదివారం
ఈ సం 1895 శ్రావణ మాసం 21

మేషం—ఈదినం మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

వృషభం —అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

మిథునం —సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాల్లో శ్రమకు గురి కాగలరు. ఆందోళన కలుగుతుంది.

కర్కాటకం —మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాలు విషయంలో అనుకూలత లభిస్తుంది.

సింహం—కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. తైలకార్యాలు నెరవేరతాయి.

కన్య—ఈ దినం మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

తుల— ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది.

వృశ్చికం—మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

ధనుస్సు—వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. కుటుంబ సంతోషం లభిస్తుంది. నూతన విషయాలను తెల్పుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

మకరం— ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. మీ ప్రయత్నాలు ఫలించగలవు. ఆరోగ్యం బాగుంటుంది.

కుంభం— కొన్ని వ్యవహారాల్లో ప్రయాస మీది, ఫలితం మరొకరిది కావచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. అధికవ్యయం జరుగుతుంది.

వినయం—రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మున్ముందు మీకు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. మిత్రులసహాయం లభిస్తుంది.

—మహేష్

'తమిళనాడు తమిళులకే' అన్న నినాదంలో మార్పు

మదరాసు, ఆగస్టు 11: "తమిళనాడు తమిళులకే" అని తాను ప్రజల ముందుంచిన నినాదం వల్ల ప్రత్యేకతమిళనాడు కోరుతున్నట్లు భావించరాదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న శాసన సభలో మాట్లాడుతూ తెలియజేశారు.

కేంద్రం అనుసరిస్తున్న భాషాసామ్రాజ్యాల అభివృద్ధి విధానానికి తమ నినాదం అనుకూలమైనదేనని ఆయన అన్నారు.

అనినాదంపై వివరణ కోరినట్లు పార్లమెంటులో హోంశాఖ ఉపమంత్రి చెప్పిన వున్నవిషయాన్ని కొందరు ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చినప్పుడు అనినాదం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదనగా ఆయన దానిని కొద్దిగా మార్పు చేశారు.

మారిన నినాదం ఈ విధంగా ఉంది: 'భారత్ భారతీయులకే, భారత్‌లోని తమిళనాడు తమిళులకే."

అంతకు ముందు కాంగ్రెస్ వర్గనాయకుడు శ్రీ ఏ. ఆర్. మారిముత్తు ముఖ్యమంత్రి నినాదాన్ని ప్రస్తావించి, దేశానికిఅది అపాయం తెచ్చిపెట్టేదిగా ఉందని అనగా, ముఖ్యమంత్రి దాని నీవిధంగా వివరించారు. ఆ నినాదానికి వక్ర భాష్యం చెప్పి, విపరీతార్థాలు కల్పించి, వేర్పాటు దోరణిలో ఉన్నట్లు భావించరాదని ప్రతిపక్ష సభ్యులనుఆయనకోరారు.

తమిళనాడు ప్రజల హక్కులు తమిళనాడులో రక్షించ బడాలని దాని అర్థమని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చినవారి హక్కులకు భంగం కలిగించేఉద్దేశంఏదీలేదని ఆయనవివరించారు."స్థానికులకే ఉద్యోగాలు, అవకాశాలు" అన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీరాయ్ వివాదానికి కేంద్రం అభ్యంతరం చెప్పనప్పుడు 'తమిళనాడు తమిళులకే' అన్న తమ నినాదానికికూడా అభ్యంతరం చెప్పరాదని తాము కేంద్రాన్ని కోరగలమని ఆయన పేర్కొన్నారు.

"మరి గరీబీహఠావ్ నంగతో నాన్నా?"

హక్కుల సంఘం విపేదిక గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పార్లమెంటు దిక్కార నేరానికి ప్రభుత్వ అధికారి శ్రీ ఎస్. పి. ముఖర్జీకి చట్టం క్రింద గరిష్ఠ శిక్షను విధించాలని సిఫార్సు చేస్తూ సభ ఆమోదించిన తీర్మానాన్ని అమలు పరిచే విషయమై, హక్కుల సంఘం తన నివేదికను సమర్పించడానికి వచ్చే సమావేశాల మొదటి వారం ఆఖరు వరకు లోక్‌సభ నేడు గడువును పొడిగించింది.

గడువు పొడిగింపుకు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా ఎస్. ఎం. బెనర్జీ అభ్యంతరం తెల్పారు. ఇప్పటికే చర్య తీసుకోవడం ఆలస్యమైందని, ఆ అధికారి త్వరలో పదవీ విరమణ కావించనున్నారని వారు చెప్పారు.

రాబడిపన్ను చెల్లింపు గురించి ప్రచారం

మద్రాసు, ఆగస్టు 11: ఈ నెల 14 వ తేదీనుండి 23 వ తేదీవరకు తమ శాఖ విస్తృతప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆదాయ పన్నుశాఖ కమిషనర్ శ్రీ వి. యస్. నారాయణన్ పత్రికల వారికి తెలియజేశారు. దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా ఈ ప్రచారం నిర్వహింపబడుతుంది.

18—25 వ తేదీలమధ్య 'పన్నులపనూలు'పై ఒక సదస్సుమగూడా నిర్వహించబోతున్నామని శ్రీ నారాయణన్ చెప్పారు.

రు. 1150 కోట్ల వార్షిక పనూళ్లలో తమిళనాడు నుండి రు. 82 కోట్లు లభిస్తున్నదని, దేశవ్యాప్తంగా వున్న రు. 475 కోట్ల పన్ను బకాయిలలో ఈ రాష్ట్రం నుండి వసూలు కావలసింది రు. 25 కోట్లు మాత్రమేనని ఆయన తెలియజేశారు.

కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి అధ్యక్షుడు, శ్రీ ఆర్. డి. షా విన్న పత్రికల వారితో మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రచారానికి రేడియోనుకూడా వినియోగించబోతున్నట్లు తెలియజేశారు. గత సం. కార్యక్రమం వలన కొత్తగా 1,80,000 మంది పన్ను కట్టడం ప్రారంభించారని ఆయన చెప్పారు.

ప్రజలకు పన్ను కట్టవలసిన బాధ్యతను గురించి, పన్ను కట్టేవారికి, వారికిగల హక్కులను గురించి తెలియజేయటానికి ఈ కార్యక్రమం నిర్వహింప బడుతున్నది. ఈ కార్యక్రమానికి ఆగస్టు 14 వ తేదీన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆకాశవాణి

సోమవారం, ఆగస్టు 13

హైదరాబాద్–ఏ

405.4 మీటర్లు.

ఉ. 6—10 భక్తిరంజని : తూము నరసింహదాస్ కృతులు, సంప్రదాయ కీర్తనలు, 7—15 సంస్కృత పరిచయం: కాళిదాసు కుమార సంభవం,7—45 చిత్రసీమ: కొడుకు కోడలు, శ్రీకృష్ణ సత్య, మల్లమ్మ కథ, ఏకవీర 8—20 మహిళా దేశికన్ :వయొలిన్.

మ. 1—10 చిత్రసీమ : విచిత్రబంధు మాంగల్య బలం, నీతి నిజాయితి, అమ్మమాట, భార్యాబిడ్డలు, 1—30 ఆర్. కె. శ్రీకంఠన్, సా. 5—30 విజయవాడ వరి 8—15 ఆర్. కె. శ్రీకంఠన్, 10—00 మహిళా దేశికన్ : వయొలిన్.

హైదరాబాద్–బి

214.4 మీటర్లు.

ఉ. 7—05 సరళావాసుదేవరావు, 8.25 చిత్రసీమ, 9—00 మహమ్మద్ వజీర్.

మ. 2—00 మహమ్మద్ వజీర్.

సా. 5—30 రామకృష్ణ:తబ్లా, 6—40 చిత్రసీమ, 7—05 జి.విజయలక్ష్మి, 8.05 మహమ్మద్ వజీర్, 8—25 పద్మావతి గోఖలే, రాం మరాటే, 9—30 సంధ్యా ముఖర్జీ.

విజయవాడ

354.1 మీటర్లు.

ఉ. 6—04 భక్తిరంజని : వీణాకాలసేవ, శివస్తుతి నాతియా, కలాం, 7—15 సంస్కృత పరిచయం, 8—20 హైదరాబాద్ వరి.

మ. 11—45 చిత్రతరంగిణి: ధనమా దైవమా, పల్లెటూరి బావ, అందాల రాముడ

అభివృద్ధికి మిశ్రమరంగం సాధనం కావాలంటే పరిశ్రమలపై సమాజం పెత్తనం అవసరం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: పరిశ్రమపై పెత్తనాన్ని అదుపు, అజమాయిషీలకు తగిన పద్ధతి అవసరం అలిస్తే, పారిశ్రామిక అభివృద్ధికి సాధనంగా మిశ్రమరంగం నిలవేయగలదని అర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు చెప్పారు.

మిశ్రమరంగం పరిశ్రమలన్నిటిలోనుండూ యాజమాన్యాలను, నిర్వహణలను, కార్యకలాపాలను నిర్దేశించటంలో ప్రభుత్వానికి సమర్థవంతమయిన పాత్ర వుండాలని ఆయన సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు, మిశ్రమ రంగాల గురించి సోషలిస్టు విద్యా విషయాల సంస్థ నిర్వహించిన జాతీయ గోష్ఠిని ప్రారంభం చేస్తూ శ్రీ చవాన్ అవిధంగా అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధిశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యాజమాన్యపు సాక్కును నిర్వహణనుంచి విడదీయడమే మిశ్రమరంగ సిద్ధాంతం యొక్క లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ సిద్ధాంతానికి ఆచరణలో కొంత వ్యవధి నివ్వాలని కోరారు. అర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ పారిశ్రామిక అభివృద్ధియొక్క ప్రయోజనాలు ఇప్పటివరకు సమాజంలో ఒక చిన్న వర్గానికి మాత్రమే లభించినవనడంలో సందేహం లేదని చెప్పారు. ఇందుకు కారణం మొదట్లోనుంచీ ఉత్పత్తిపైననే బాగా శ్రద్ధవహిస్తూ, ఉత్పత్తిదారు గురించి పట్టించుకోకపోవడమే నని చెప్పారు. దీని ఫలితంగా ఉత్పత్తి, అనేది నాడుకపు వస్తువులకు, సరుకులకే పరిమితమవుతూ వచ్చింది, అది కూడా ధనికవర్గాలకే అందుబాటులో వుంటూ వచ్చిందని వివరించారు. ఉక్కు, పెట్రోలియం సరుకుల ఉత్పత్తి గురించి గొప్పగా చెపుతున్న ప్రస్తుత పరిస్థితిని ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు. రెఫ్రిజిరేటర్లు, ఉక్కు పర్విచరు, కార్లు తయారీకి ఉక్కు మిల్లులు ఎక్కువగా తమ సమయాన్ని సంపదను వినియోగం చేస్తూవుంటే ఇక అటి ప్రభుత్వ రంగంలో ఉన్నా ప్రయివేటురంగంలో ఉన్నా ఏమంత ముఖ్యం కాబోవని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రభుత్వరంగం త్రిశంకుస్థితి కర్మాగారాల విస్తరణ గురించి కూడా జాగ్రత్తగా ఆలోచించాలని సూచించారు. ఎవ దోషం ఇప్పుడు కొద్దిమందికి స్వంతకార్లను సమకూర్చి చేయగలదా? లేక ప్రభుత్వ రవాణా కార్యాల వ్యవస్థకు ఆ కర్మాగారాలు సహాయపడాలా? అనేది ఆలోచించాల్సారు. ఉత్పత్తిరీతి గురించి నిర్ణయించవలసిన సమయం వచ్చిందని తెలిపారు. పాత పద్ధతిలోనే సాగితే మనం అనుకు లక్ష్యాన్ని సాధించలేమని చెప్పారు.

పెట్రోలియం మంత్రి శ్రీ దేవకాంత బారువా మాట్లాడుతూ ఉత్పత్తిపై మన శక్తులను కేంద్రీకరించడంలోనే ప్రస్తుత ధరల పెరుగుదల సమస్యకు పరిష్కారం కనుపించగలదని సూచించారు. ప్రపంచ మార్కెట్లలో 'నాఫ్తా' ధర టన్ను 1 కి 18 డాలర్లు కొన్నేండ్లక్రితం వుండగా, ఇప్పుడది 50 డాలర్లకు పెరిగిందని చెప్పారు. ఈ కారణంగానే ఎరువుల ధరలు పెరిగినవన్నారు. అలాగే క్రూడాయిలు ధరలుకూడా పెరిగినవని తెలిపారు.

పార్లమెంటులో ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: పార్లమెంటులో నేడు సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రులిచ్చిన జవాబులు ఈక్రింది విధంగా వున్నాయి:

పనుడివస్తువుల దిగుమతి పొకర్యం

ప్రాధాన్యం ఇవ్వబడిన లఘుపరిశ్రమలకు సాంకేతికాధికారులు వాటి దర్శాలి రావాలుకు ఎంతకు పడింపు పేస్టారో దానిని బట్టి ముడివస్తువుల దిగుమతికి ప్రభుత్వం లైసెన్సుల నిస్తున్నదని వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నేడు లోక్‌సభలో చెప్పారు. అయితే లఘుపరిశ్రమలకు ఎటువంటి సౌకర్యాలను ఇవ్వడం గురించి ఇంకా ఆలోచించలేదని, కాని వాటికి అనేక రాయితీలు, సౌకర్యాలు ఇవ్వబడుతున్నాయని ఆయన చెప్పారు.

పాక్ వాయుకుల ప్రకటనలు

ఇటీవల పాకిస్తాన్ వాయుకులు చేసిన తమ్మటి సూచకమైన కొన్ని ప్రకటనలు ఉభయదేశాల ప్రత్యేక దూతలు ఈమధ్య రావల్పిండిలో చర్చలు జరుపుకున్నప్పుడు పాకిస్తాను ప్రభుత్వం దృష్టికి తేబడినట్టు నేడు రాజ్యసభలో చెప్పబడింది. భారతీయులంతా బంగ్లాదేశ్ నుంచి ఉపసంహరించబడితే తప్ప తాను బంగ్లాదేశ్‌ను గుర్తించనని, అధ్యక్షుడు భుట్టో పాకిస్తాన నేషనల్ అసెంబ్లీలో ప్రకటించినట్టు వచ్చిన వార్తను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఒకరు ప్రశ్నించగా ఈ సమాధానం ఇవ్వబడింది.

సేలం విమానాశ్రయం

ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా సేలంలో విమానాశ్రయాన్ని నిర్మించే కార్యక్రమాన్ని ప్రస్తుతానికి విరమించాలని కేంద్రం నిర్ణయించినట్లు పౌరవిమానయాన శాఖామంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

బియ్యం, ధాన్యం రవాణా నిబంధనల వుత్తర్వులో మార్పులు

హైదరాబాద్, ఆగస్టు 10: తూర్పు గోదావరి మండి విశాఖపట్నం, శ్రీకాకుళము లకు, ఖమ్మం, నల్గొండ మండి నిగతా తెలంగాణాకు బియ్యం, ధాన్యం రవాణాకు అనుమతులించాలని నిశ్చయించినట్లు గవర్నర్ సలహాదారు శ్రీ పి. కె. రావు నేడు సచివాలయంలో చెప్పారు. ఈ విధంగా బ్లాకుల సంఖ్య 6 కు తగ్గింది.

ఆంధ్రప్రదేశ్ బియ్యం, ధాన్యం (రవాణా నిర్బంధ) వుత్తర్వు క్రింద రాష్ట్రంలోని ఒక బ్లాకునుండి మరొక బ్లాకుకు పర్మిట్ లేకుండా ధాన్యం, బియ్యం రవాణా చేయటానికి ఏలులేదని ఆయన చెప్పారు.

ఇప్పుడు రాష్ట్రం ఎనిమిది బ్లాకులుగా విభజింపబడివుంది. అవి: (1) శ్రీకాకుళము, విశాఖపట్నం, (2) తూర్పు గోదావరి (3) పశ్చిమ గోదావరి, కృష్ణ, (4) గుంటూరు, (5) ప్రకాశంజిల్లా, నెల్లూరు, (6) రాయలసీమ, (7) ఖమ్మం, నల్గొండ, (8) మిగిలిన తెలంగాణా.

విశాఖ, శ్రీకాకుళము జిల్లాల్లోను, తెలంగాణాలోను బియ్యం సహ మరుగుదావచ్చునని శ్రీ రావు చెప్పారు.

బొంబాయి, ఆగస్టు 10: 15 రోజుల క్రితం గుండెనొప్పితో ఇక్కడ ఒక ఆస్పత్రిలో చేరిన శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఆస్పత్రినుండి డిశ్చార్జి అయి వచ్చారు.

సమ్మె విరమించుకోవాలని పాల ఉత్పత్తిదార్లకు ప్రభుత్వ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 10: అత్యవసర పరిస్థితిలో పాల సప్లయ్‌కు అవాంతరం కలగకుండా ఉండేందుకు సమ్మె విరమించాలని, సప్లయ్‌లను ఆపివేయవద్దని సమ్మె చేయాలనుకుంటున్న పాల ఉత్పత్తిదార్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు విజ్ఞప్తి చేసింది. ఒకవేళ సమ్మె జరిగే పక్షంలో, సమ్మె పలితంగా పాల సప్లయ్‌ని తగ్గించవలసివస్తే ప్రజలు తమకు కలిగే ఇబ్బందిని పోల్చుకోవాలని ప్రభుత్వం కోరుతున్నది.

పాల ఉత్పత్తిదార్ల సమ్మె బెడదవల్ల, తలెత్తిన పరిస్థితిని గవర్నరు సలహాదారు శ్రీ పి. కె. రావు నేడు సచివాలయంలో పత్రికా ప్రతినిధులకు వివరించారు.

దుర్భిక్షంవల్ల, తత్ఫలితంగా పశుగ్రాసం ధరలు పెరగడంవల్ల అప్పటి ధరలకు, డైరీలకు పాలను సప్లయ్ చేయడం తమకు గిట్టుబాటు కాదని, ధరలను పెంచాలని రాష్ట్రంలోని పాల ఉత్పత్తిదారులు అప్పుడప్పుడు విజ్ఞప్తులు చేస్తున్నారని, లోగడ వారు ఈ ఏడాది జనవరి— ఫిబ్రవరిలో చేసిన విజ్ఞప్తులను పరిశీలించి మార్చి 1 వ తేదీనుండి మొత్తం మీద లీటరుకు 18 పైసలను పెంచడం జరిగిందని ఆయన చెప్పారు. కాని పశుగ్రాసం ధరలు ఎక్కువగా ఉంటూ వచ్చాయి. దానితో ధరలను మరికొంత పెంచాలని పాల ఉత్పత్తిదార్లు మళ్లీ విజ్ఞప్తి చేసుకున్నారు. వారి విజ్ఞప్తిని సవిస్తరంగా పరిశీలించిన మీమట ఆగస్టు 1 వ తేదీనుండి పాల సేకరణ ధరను 1972—73 లోని సమృద్ధికాలం ధరలకన్నా (కొన్ని స్వల్పమైన సర్దుబాట్లతో) 331/3 శాతం పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అంటే లోగడ పెంచిన మొత్తంతో కలుపుకుని లీటరుకు 28 పైసలను పెంచడం జరిగింది. అనగా ఆగస్టు 1 వ తేదీనుండి లీటరుకు మరో పది పైసలను పెంచడమైంది. పశుగ్రాసం ధరలను పరిశీలించాక, పాల ఉత్పత్తిదార్లు తదితరులంతో చర్చలు జరిపాక ధరలను పెంచడం జరిగింది. ఈ ధరకు పాలను సేకరించడంవల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుంది. ఎందుచేతనంటే ఆగస్టు 1 వ తేదీనుండి పాల ఉత్పత్తిదార్లకు ధర పెంచబడింది కాని అమ్మకం ధర పెంచబడలేదు.

అందువల్ల 11 వ తేదీనుండి సమ్మె జరపడానికి కొంతమంది పాల ఉత్పత్తి దార్లు తీసుకున్న నిర్ణయం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నది. ఇంతవరకు ప్రభుత్వం అనుమతించిన ధర హెచ్చింపు ఉత్పత్తిదార్లకయ్యే అదనపు ఖర్చుకు సరిపోతుందని ప్రభుత్వం భావిస్తున్నది. ధరను ఇంకా పెంచితే పాల అమ్మకం ధరను తప్పకుండా పెంచవలసి వస్తుంది. ఇప్పుడు పరిస్థితులలో అలాంటిది జరుగ నివ్వకూడదు.

కొరతకాలంలో లాభజాయకం కాని మార్గాలనుండి కూడా ప్రాథమికంగా ఉత్పత్తిదార్లకు పొయువడే ఉద్దేశంతో పాలశాఖ పాలను సేకరిస్తుందనే విషయాన్ని ప్రభుత్వం జ్ఞాపకం చేయాలనుకుంటున్నదని శ్రీ రావు తెలియజేశారు.

తామ్రపత్రము: శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిరాకరణ

కోవెలకుంట్ల, ఆగస్టు 11: ప్రత్యేకాంధ్ర రాష్ట్రము కోసము ఆంధ్రుల చరిత్రాత్మకమైన పోరాటమును కొనసాగిస్తున్న దృష్ట్యాను, పలు కారణాల వల్ల ప్రజలు యిదివరకెన్నడూ లేనంతగా కష్టాలు పడుతున్న దృష్ట్యాను రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తామ్రపత్రమును స్వీకరించ నిరాకరించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా యీనెల 15వ తేదీ కార్యాలయం వద్ద జరిగే తామ్రపత్ర ప్రదాన కార్యక్రమానికి హాజరై తామ్రపత్రమును స్వీకరించ వలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టరు ఒక అభ్యర్థనాన్ని శ్రీ బి. వి. కి పంపారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తమ సమాధానంలో స్వాతంత్ర్య పోరాటములో దేశానికి తమ సేవలను గుర్తించి ప్రభుత్వము తామ్రపత్రమును యివ్వదలచినందుకు అయన కృతజ్ఞతలు వెల్లడించారు. తామ్రపత్ర ప్రదాన కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలియ జేశారు.

అమరణ నిరాహారదీక్ష విరమణ

గుంతకల్లు, ఆగస్టు 11: స్థానిక మున్సిపల్ ఉపాధ్యాయులకు 4 నెలల జీతాలు చెల్లించనందుకు నిరసనగా మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ జె. డి. ప్రభాకర్ యీనెల 2వ తేదీన అమరణ నిరాహారదీక్ష ప్రారంభించి 4వ తేదీసాయంత్రము విరమించారు.

హైస్కూలు ఉపాధ్యాయులకు మూడు నెలల జీతాలు, ప్రాథమికోపాధ్యాయులకు 2 నెలల జీతాలు యివ్వడానికి మున్సిపల్ కమిషనర్ అంగీకరించినట్లు, ఆతరువాత దీక్షా విరమణ జరిగినట్లు తెలిసింది.

అంతకుముందు ఉపాధ్యాయులంతా తమ కోర్కెల నినాదాలు చేస్తూ, హైస్కూలు వద్దనుండి మున్సిపల్ ఆఫీసువరకు వూరేగింపు జరిపారు.

అంతర్జాతీయ కార్మికశాఖలయజాన్ అధికారిగా భారతీయుడు

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 10: ఇచట అంతర్జాతీయ కార్మిక సంస్థ లయజాన్ కార్యాలయం డైరెక్టరుగా భారత జాతీయుడైన శ్రీ అమీర్ అలీ నియమింపబడినట్లు సంస్థ ప్రకటించింది. శ్రీ అమీర్ అలీ వయస్సు 49 సంవత్సరాలు.

ముస్సిపాలిటీల ఆదాయాన్ని బట్టే అభివృద్ధి పనులు

కర్నూలు, ఆగస్టు 11: మున్సిపాలిటీలలో ఆదాయాన్నిబట్టే అభివృద్ధి పనులు జరుగుతాయని మున్సిపల్ పరిపాలనశాఖ డైరెక్టరు శ్రీ ఎం.వి.రావు అన్నారు.

ఇటీవల ఇక్కడ విలేకరులతో మాటాడుతూ, ప్రజలు తమకు మంచి సౌకర్యాలు కల్పించాలని కోరుతారని, అయితే పన్నుల పెంపులే గట్టిగా అధిక్షేపిస్తారని ఆయన అన్నారు. కర్నూలు పట్టణంలో దళవారిగా మార్కెట్ అభివృద్ధి, మురికివాడల నిర్మూలన పథకము అమలు జరుగుతున్నందుకు తమ సంతోషాన్ని వెల్లడించారు.

శాసన సభ్యుడు శ్రీ పి.రహిమాన్‌ఖాన్ పట్టణ అవసరాలను తెలియజేస్తూ డైరెక్టరుకు ఒక విజ్ఞాపన పత్రమును సమర్పించారు. రేటుపేయర్లసంఘం తరపున శ్రీ మహమ్మద్ గౌసు ఒక విజ్ఞాపన పత్రమును సమర్పించారు. (స్వ.వి)

కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన పొరపాట్లు: నిజలింగప్ప విమర్శ

బెంగుళూరు, ఆగస్టు 10: ప్రస్తుతము కేంద్రములో వున్న కాంగ్రెసు ప్రభుత్వము వివిధ రంగాలలో పొరపాటు పనులు చేసి దేశంలో అపూర్వమైన క్లిష్టపరిస్థితిని తెచ్చి పెట్టిందని ఒక ప్రభుత్వాధికారం నుంచి తొలగించాలో సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ నిజలింగప్ప అన్నారు.

నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయన యింకా యిలా అన్నారు: ముఖ్యమైన సరకుల కొరత, పెరిగిపోతున్న అధిక ధరలు, నిరుద్యోగము, దారిద్ర్యము వలన ప్రజలు యిందా కష్టపడ వలసి వస్తున్నది. కేంద్ర, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు అన్ని విషయాలలోను వైఫల్యము చెందాయి. వ్యవసాయం, పారిశ్రామిక, ఆర్థిక, విదేశీ వ్యవహారాల రంగాలలో కేంద్ర ప్రభుత్వము ఘోరమైన పొరపాటు చేసింది. వ్యవసాయము తరువాత చేసేత పరిశ్రమ ముఖ్యమైనది. ఈ పరిశ్రమలో 85 లక్షల కుటుంబాలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వము నూలు సరఫరా చేయలేక పోయినందువ ఈ కుటుంబాల వారు కష్ట పడుతున్నారు. జాతీయీకరణ, ప్రభుత్వ వ్యాపారము, సిబ్బంది సంఖ్య పెరగడానికి విపులమైగాళర్చు చేయడానికి మాత్రమే దోహదముచేశాయి. ఇందువలన కరెన్సీ పెరుగుదల, ద్రవ్యోల్బణము, ధరల పెరుగుదల సంభవించాయి. ప్రభుత్వముచేసిన ప్రతి పని ఉత్పత్తికి నిరుత్సాహ కరంగానే అయింది.

దేశము శీఘ్రమైన ఆర్థిక క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నది. గనుక శీఘ్రముగా గట్టి ప్రతికూల పక్షం అవసరము ఎంతైనా వుంది. ప్రతి గ్రామానికి స్థంస్థా కాంగ్రెస్ సందేశాన్ని తెలియజేసేందుకు అధికారము నుండి కాంగ్రెసుపార్టీని తొలగించేందుకు అవసరమైతే, సత్యాగ్రహము చేసేందుకు, మా పార్టీ ఒక లక్షమంది యువకులకు శిక్షణ నివ్వాలని నా అభిప్రాయం. దేశంలో సమృద్ధిగా వోగ్గు, ఇనుపఖనిజం, గనులు వున్నాయి. అయినా మనం దిగుమతి చేసే ఉక్కు ఖరీదు దిగుమతి చేసుకునే ఉక్కు ఖరీదుకన్నా ఎక్కువ. ఇది ప్రభుత్వముయొక్క అసమర్థతను ఋజువు చేస్తుంది. ప్రభుత్వరంగం పరిశ్రమ అన్నింటిలో పరిస్థితి యిలాగే వుంది.

సంస్థా కాంగ్రెస్, బి. కె. డి. సంలీనంపై చర్చల వైఫల్యం

లక్నో, ఆగస్టు 10: సంస్థా కాంగ్రెస్‌ను, భారతీయ క్రాంతిదళ్‌ను ఏకం చెయ్యడంపై శ్రీ పి. బి. గుప్త, శ్రీ చరణ్‌సింగ్‌ల మధ్య నిన్న జరిగిన మంతనాలు విఫలమయ్యాయి.

మూడు గంటల చర్చ పిమ్మట బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ విలేకరులతో ముచ్చటిస్తూ "మేము ఉన్నచోటనే ఉన్నాము. మళ్లీ సమావేశాలు జరిపే ప్రసక్తేలేదు" అని అన్నారు.

నిన్నే సోమవారంనాడు న్యూఢిల్లీలో జరిగే కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సమావేశంలో బి. కె. డి. పాల్గొనబోదన్నారు.

అలజడులవల్ల, ప్రదర్శనాలవల్ల కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఐక్యసంఘటనలు నిర్మించడంవల్ల ప్రజా జనం జాగ్రత్తపడి కూడా ఆయన చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు విరసనగా ప్రతిపక్షాలు ఆగస్టు 26 వ తేదీన తలపెట్టిన విరసనలో పాల్గొనడంపై బి. కె. డి. వునరాలోచనజరపవలసివుంటుందనితెలిపారు.

'నేడు అత్యవసరమైనది పటిష్ఠ మైన ప్రజాస్వామిక ప్రతిపక్షం. అయితే ఈ విషయాన్ని సంస్థా కాంగ్రెస్ గమనించడం లేదు' అని ఆయన ఆలోచించారు.

సంస్థా కాంగ్రెస్‌లో బి. కె. డి. చేరిపోవాలని శ్రీ గుప్త మళ్లీ కోరారని తెలుపుతూ ఇది తమపార్టీకి ఆ హోదా యోగ్యం కాదని శ్రీ చరణ్‌సింగ్ వివరించేశారు.

అన్ని ప్రతిపక్షాలను రద్దుచేసి కొత్త ప్రజాస్వామికపంస్థ నెలకొల్పడం బి. కె. డి. అభీష్టమని ఆయన చెప్పారు.

శ్రీశైలం దగ్గర లారీ ప్రమాదం సంఘటన

డ్రైయివరుపై నేరారోపణ

హైదరాబాదు, ఆగస్టు 11: శ్రీశైలం డాము నిర్మాణ స్థలం దగ్గర జూలై 25వ పి. డబ్ల్యు. డి. లారీ తలక్రిందులైన సందర్భంలో లారీ డ్రయివరుపై ఎక్కువమందిని ఎక్కించుకున్నందుకు నిర్లక్ష్యంగా లారీ నడిపినందుకు నేరారోపణ జరుగుతోంది. అందుకు కారకుడైన వారిపై తగుచర్య తీసుకోవలసిందిగా శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరును ప్రభుత్వం చెప్పింది" అని గవర్నరు సలహాదారు శ్రీ నరేన్ ఇనాళ చెప్పారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 10: బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళకు ధరలు ఈ విధంగా వున్నాయి:—

బంగారము	
నవరత్న	310—00
స్టాండర్డ్	355—00
వెండి	
రెడి	677—00
నూళ్లు	
నవరత్న కాటన్స్	
మొదటి 100—	45—20
120—	35—27
150—	30—04
సెంచరీకాట్స్:	
మొదటి 100—	45—20
120—	34—85
150—	29—21
ఆముదాలు	
మద్రాసు	128—00
బోల్టు	122—00
ఆముదం	
మొదటివట్టు	68—00
కమర్షియల్	61—25
నూనె గింజలు	
నాయిదు వ్యాపారం	
వేరుశనగ కాయలు	341—12
[illegible]	182—00
[illegible]	164—00
[illegible]	57—00

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ — ప్రాజెక్టు వింగ్

శ్రీశైలము హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, మెకానికల్ సర్కిల్

శ్రీశైలం డామ్ తూర్పు పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

టెండరు నోటీసు నెం. DM4/TP/5/73—74

ఈక్రింద వివరించిన రవాణా పనులకు సూపరింటెండింగ్ ఇంజినీరు, మెకానికల్ సర్కిల్ శ్రీశైలం హైడ్రోయెలక్ట్రిక్ ప్రాజెక్టు, వారిచే శ్రీశైలం ప్రాజెక్టుకాలనీ, కర్నూలుజిల్లా, ఎ.పి. వారి ఆఫీసునందు తేది 12—9—1973 నాడు సా. 3 గంటల వరకు సీల్డు టెండర్లు ఆహ్వానింపబడును. ఈ టెండర్లు అదే దినమునాడు సా. 4 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, వారినేత ఆనమయమువందు పాల్గొనియుండు టెండరర్లు లేక వారి అధికారముపొందిన యేజెంట్లయెదుట తెరువబడును.

వరుస నెంబరు	వివరము	పన్నులు కాలపరిమితి	ఇ.ఎం.డి.	టెండరు నోటీసు తేదీ	కంట్రాక్టు యొక్క విలువ
1	2	3	4	5	6
			రూ.	రూ.	పై.
1.	శ్రీశైలంప్రాజెక్టు సెంట్రల్ స్టోర్సునకు మరియు శ్రీశైలంలోని ఎడమ మరియు కుడివైపు గట్టుమీదగల గల సిలోప్‌నకు మాచెర్ల మరియు పాన్యం సిమెంటు ఫ్యాక్టరీల నుండి బస్తాలలోను మరియు బారీగాను, సిమెంటు రవాణా చేయుట.	2 యేండ్లు తేది 1.10.73 నుండి 30.9.75 వరకు	1,00,000	20.60	ఎల్.ఎస్
2.	నెల్లూరు దర్మల్ స్టేషన్ నుండి శ్రీశైలంప్రాజెక్టు సెంట్రల్ స్టోర్సు వరకు పైప్ లైన్ రవాణా చేయుట.	1 యేడాది (1.10.73 నుండి 30.9.74 వరకు)	9,220	20.60	ఎల్.ఎస్

టెండరు డాకుమెంట్లు ఖరీదును యే స్థితిలోకూడా తిరుగు జమయివ్వబడదు. ఈ సొమ్మును రొఖముగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, స్టోర్సు డివిజన్, శ్రీశైలం డామ్ తూర్పు పోస్టు, కర్నూలుజిల్లా, (ఎ. పి.) వద్దకి చెల్లించవలెను. లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ యిండియా, శ్రీశైలం ప్రాజెక్టు బ్రాంచియందు సేవింగ్ అకౌంట్స్ ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు వారికి చెల్లించబడునట్లు డిమాండు డ్రాఫ్టు రూపములో పంపి టెండరు డాకుమెంట్లు సమకూర్చుకొనవలెను. అభ్యర్థనకు జరవడ్డి పంపవచ్చును.

టెండరు డాకుమెంట్లు సమకూర్చుకొని దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది 25.8.73. విడిగా టెండరు డాకుమెంట్లను సూపరింటెండింగ్ ఇంజినీరు, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం డామ్ తూర్పు పోస్టు, కర్నూలుజిల్లా, ఎ. పి. వారి ఆఫీసు నుండి తేది 16—8—73 నుండి 6—9—73 వరకు పనిదినములలో పని వేళలలో, పొందవచ్చును. ప్రత్యేకముగా కోరబడినచో తప్పనిసరి పోస్టుద్వారా పంపబడును.

గమనిక: (1) స్టోర్సు డాకుమెంట్లు 1 వ అయిటమునకు టెండర్లు, ట్రాన్సుపోర్టు బిండ్లు రూ. 10 చొప్పున నుండి రెండు రిజిస్టర్డైయున్న పి.డబ్ల్యు.డి., క్లాస్ 1 కంట్రాక్టర్ల నుండి అందుకొనబడును. 2 వ అయిటమునకు రిజిస్టర్డైన పి. డబ్ల్యు.డి. క్లాస్ II మరియు I కంట్రాక్టర్ల నుండి టెండర్లు అందుకొనబడును. టెండరుపెడ్యూల్ జారీచేయబడునై, యీ విషయములో తగిన నిబంధనములు దాఖలుచేయబడును.

గమనిక: (2) చీఫ్ ఇంజినీరు (ప్రాజెక్టు) శ్రీశైలంప్రాజెక్టు, హైదరాబాద్ ఎ.పి., వారివద్ద రు. 50,000 స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్టు పొందియుండాలి, మరియు నిర్ణీత పారమములో బాండ్ వ్రాసియివ్వబడిన టెండరర్లు 1 వ అయిటమునకు రు. 75000 మరియు II వ అయిటమునకు రు. 6150 అనుసరించి అర్హులు పరిగణింపబడుదురు.

బి. రోటయ్య,
సూపరింటెండింగ్ ఇంజినీరు, పి.డబ్ల్యు.డి.,
మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thimbu Chetty Street, Madras—1. Editor: S. Radhakrishna.

ఆంధ్రా యూనివర్సిటీ

ప్రకటన

1973 సెప్టెంబరులో నిర్వహించవలసియున్న ఈ క్రింది పేర్కొన్న పరీక్షలు పాని తెదురుగా తెలిపిన తేదీలలో ప్రారంభము కాగలవు. ఈ పరీక్షలకు హాజరగుటకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారు యెన్నుకొన్నటువంటి పరీక్షా కేంద్రమునకు సదరు పరీక్షా ప్రారంభమునకు ఇదురోజులు ముందుగావెళ్లి, ఆ పరీక్షా కేంద్రము చీఫ్ సూపరింటెండెంటుకు తగిన గుర్తింపు పత్రములు చూపి, తమ హాల్ టిక్కెట్టును, స్టెప్ రేటుబుల్ కాపీలను స్వయంగా పొందవలెను.

స్టెప్ రేటుబుల్ కాపీల కొరకు రిజిస్ట్రారు వారి ఆఫీసుకువచ్చిన ఎట్టి అభ్యర్థనలను పరిశీలించరు. కాని ఆంధ్రప్రదేశ్‌కు వెలుపలనున్న అభ్యర్థులు మాత్రం ఆయా పరీక్షల ప్రారంభమునకు 15 రోజులలోపుగా, స్వంతచిరునామా, వారి స్టాంపులుతగిలించిన కవరును పంపి యూనివర్సిటీ ఆఫీసునుండి స్టెప్ రేటుబుల్ కాపీలను పొందవచ్చును.

వారి పెండింగ్ ఎగ్జామినేషన్స్

ఎం. ఏ. (అన్ని బ్రాంచీలు) — ఎం.కామ్. ప్రీవియస్.	3—9—1973
ఎం.ఏ. (అన్ని బ్రాంచీలు) — ఎం.కామ్. ఫైనల్	19—9—1973
ఎం. బి. బి. ఎస్.	19—9—1973
పోస్ట్ గ్రాడ్యుయేటు డిప్లొమా యిన్ కో ఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్.	19—9—1973
	19—9—1973
బ్యాచులర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్.	19—9—1973

దక్షిణ మధ్య రైల్వే

రిటైరైన డ్రైవర్లు, ఫైర్‌మన్లకు గమనిక

దక్షిణ మధ్య రైల్వేలో రోజువారి వేతనంపై తాత్కాలిక ఉద్యోగములలో నియమింపబడుటకు అనర్హత గల రిటైరైన లోకోమోటివ్ డ్రైవర్లు, ఫైర్‌మన్, ఇతర వివరముల కొరకు డివిజనల్ సూపరింటెండెంట్స్, విజయవాడ, సికింద్రాబాద్, పోలూహార్, హుబ్లీ వార్డను సంప్రదించ కోరబడుచున్నారు.

చీఫ్ పర్సనల్ ఆఫీసరు,
దక్షిణ మధ్య రైల్వే.

కడుపు సరిగ్గాలేదా?
వాయువు? కడుపులో ఆమ్లము? గుండెల్లో మంట? అజీర్ణము?
2 రెన్నీ నమలండి, సత్వరం కడుపులో హాయిగా వుంటుంది
పిప్పరమెంటు రుచిగల రెన్నీ దగ్గర వుంచుకోండి
mcm/nl/7 tel

వైద్యులకు ప్రత్యేకమైన సదుపాయం

ఆసిలేటింగ్ కారు రాలిఫ్యాన్
6" (150 మి. మీ.)
ఆసిలేటింగ్ కారు ఫ్యాన్
రు. 205/- (అన్ని కలుపుకొని)
మార్కెట్ ధర: రు. 240/245

మినీ ఆల్ పర్పస్ రాలిఫ్యాన్
8" (200 మి. మీ.) మినీ ఫ్యాన్
రు. 125/- (అన్ని కలుపుకుని)
మార్కెట్ ధర: రు. 145/150
6" (150 మి. మీ.) మినీ ఫ్యాన్
రు. 95/- (అన్ని కలుపుకుని)
మార్కెట్ ధర: 115/120

ప్రియమైన వైద్యులకు! వేసవి కాలం పూర్తిగా అయిపోయింది గనుక ఇప్పుడు సంవత్సరం పొడుగునా మీ వసతిగదులలో ఎల్పాటు చేసుకోడానికి తగినదిపుండే ఒక బహువిధాలుగా ఉపయోగపడే "మినీ" ఫ్యాన్‌ను మీకు సమర్పిస్తున్నాము. ఎక్కడకయినా వైద్యం చేయడానికి మీరు వెళ్లేటప్పుడు మిమ్ము అప్రమత్తంగా ఉంచే "ఆసిలేటింగ్ కార్ ఫ్యాన్" కూడావుంది. ఈ రెండు ఫ్యాన్లూ మీకు ప్రత్యేక సౌకర్యం కలగజేయటానికి తయారవుతున్నాయి. ఈ ప్రకటనను కత్తిరించి మీ అనుమతి పత్రానికి అతకపరచి మీ స్థానిక డీలరుకు చూపించి మీ ఎంపికను తెలియచేయగలరు.

ఆంధ్రప్రదేశ

అందమైన ఆభరణములకు
"మెజిస్టిక్" వజ్రములనే వాడండి
MAJESTIC DIAMONDS
MAJESTIC DIAMOND COMPANY
B. BABAJAN
115 వ రోజు





ప్రజాప్రభుత్వ పునరుద్ధరణ

కేంద్రనాయకుల ఆదుర్దా: దేవానందరావు వెలడి

హైదరాబాద్, ఆగస్టు 11: సాధ్యమైనంత త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాప్రభుత్వం పునరుద్ధరణ విషయంలో కేంద్ర నాయకులు ఆదుర్దాగా వున్నట్లు మాజీ మంత్రి శ్రీ దేవానందరావు మొన్న ఇక్కడ చెప్పారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని, ఇతర కేంద్ర నాయకులను మొన్న కలుసుకొని శ్రీ దేవానందరావు నిన్న తిరిగి వచ్చారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాల్ శర్మను కూడా ఆయన కలుసుకున్నారు.

డాక్టరు దేవానందరావు వారివెంటవున్న శ్రీ భీంరావు, శ్రీ మహేంద్రనాథ్ (మాజీ మంత్రులు) మామూలు పరిస్థితి ఏర్పడినందున ప్రజా ప్రభుత్వమును పునరుద్ధరించవలసిన అవసరాన్ని కేంద్ర నాయకులకు గట్టిగా చెప్పారు. ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణలో ఆలస్యం జరిగితే ప్రజాస్వామ్యసిద్ధాంతము, పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినగలవనితాము సుస్పష్టం చేసినట్లు డాక్టరు రావుతెలియచేశారు.

బి. అమృతరాజురాజు సమర్పించు
శ్రీవాణి కంబైన్స్
స్నేహబంధం
కథ, నిర్మాత: యన్. వి. సుబ్బరాజు
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:
పి. చంద్రశేఖరరెడ్డి, బి. ఏ.,

ఇరాన్‌తో పాక్ మైత్రికి మన ఆక్షేపణ లేదు:

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఇరాన్‌తో పాకిస్తాన్ మైత్రి పట్ల భారత్ అభ్యంతరం లేదు అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఒక బొంబాయి వారపత్రిక సంపాదకునితో జరిపిన గోష్ఠిలో చెప్పారు.

"మనమే ఇరాన్‌తో మైత్రిని వాంఛిస్తున్నాము" అని శ్రీమతి గాంధి అన్నారు.

"అయితే ఎవరయినా బోలెడు ఆయుధాలు సేకరిస్తున్నప్పుడు వాటిని ప్రయోగిస్తారా? ఎవరిమీద? అనే ప్రశ్నలు ఉదయిస్తాయి. ఇటీవల ఒక గోష్ఠిలో ధారవ్ పాకిస్తాన్‌పై మళ్లీ దాడి జరిపినప్పుడు తప్ప ఇరాన్ ఏమీ చేయదని తెలుసబడింది. దీని అర్థం ఏమిటని ప్రజలు అడిగారు. మనము ఎన్నడూ పాకిస్తాన్‌పై దాడి జరుపనేలేదు".

"నేను ఇరాన్ గురించి చెప్పాను. దాని అర్థం ఇరాన్‌కు భారత్ వ్యతిరేకమని మాత్రం కాదు. మనము అన్ని దేశాలతోనూ మైత్రినే కోరుతున్నాము. ఇరాన్ కూడా మనతో మైత్రినే వాంఛిస్తున్నట్లు సూచనలు కనుపించాయి." అని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

ఇరాక్ పైలట్లకు శిక్షణ నివ్వడం గురించిన ప్రశ్నకు జవాబిస్తూ శిక్షణ నిచ్చేందుకు కొద్దిమంది భారతీయులు ఇరాక్ వెళ్లిన మాట నిజమే కావచ్చునని, ఇదివరలో కూడా ఇలా ఎవరయినా సహాయం అడిగితే ఇస్తూనే వచ్చామని చెప్పారు. ఇది చాలా పరిమితమయినదేగాని, నిజానికి సైనిక సహాయం వంటిది కాదని వివరించారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ రష్యాతో ఏవిధమయిన పొత్తు కలుపలేదని చెప్పారు. మైత్రి సంధి అనేది 'పొత్తు' కాజాలదని స్పష్టం చేశారు. అందులో సైనికాంశాలు లేవన్నారు. అవసర సమయంలో మనోనిబ్బరాన్ని కలిగించేందుకు మాత్రమే అది ఉపయోగపడుతుందన్నారు. వలస వ్యతిరేకత వంటి పెక్కు విధానాలపై ఉభయ దేశాలభావాలు ఒకే విధంగా ఉన్నవని ఇది కూడా ఈ మైత్రికి ఒక ప్రాతిపదిక అని అన్నారు.

"ఏదో ఆసమయంలో (బాంగ్లాపోరాటం) మమ్ములను సమర్థించినంతమాత్రాన, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మేము రష్యావైపు మొగ్గినట్లు ఎవరూ భావించకూడదు. అందరితో మైత్రికి శాయశక్తులా కృషి చేస్తున్నాము" అన్నారు.

కుటుంబనియంత్రణ శిబిరాలు

కడప, ఆగస్టు 11: బ్రాహ్మణపల్లి, బాదన్నపల్లి, సూర్యాపల్లి గ్రామాలలో ఇటీవల కుటుంబనియంత్రణ శిబిరాలు నడుపబడ్డాయి. మాధవవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డా. కె. రాధాకృష్ణ వీటిని నిర్వహించారు.

ఈ శిబిరాలలో మొత్తం 89 లూప్‌ల అమరిక జరిగినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వి. వి. రాఘవులు పత్రికల వారికి చెప్పారు. ఏబులరంలో సంచార శిబిరాలు సెప్టెంబరు నెలలో నిర్వహించబడతాయని ఆయన తెలియజేశారు. (స్వ. వి.)

ఉపాధ్యాయులసంఘ సమావేశం

మైదుకూరు, ఆగస్టు 11: మైదుకూరు కేంద్రోపాధ్యాయుల సంఘ సమావేశము శ్రీ కె. సి. వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ బి. సుబ్బన్న ఉపన్యసించారు.

హిందూస్తాన్ ఏరోనాటిక్స్ కృషి ఫలితము

తిరుమలలో విమానబలాధిపతి వివరణ

తిరుమల, ఆగస్టు 11: సబ్—కాంట్రాక్టింగ్‌ను ప్రోత్సహించేందుకు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చేసిన కృషి ఫలిస్తున్నదని, హైదరాబాద్‌లో ఒక అనుబంధవాడ యీనాటికే నెలకొల్పబడినదని, అక్కడ టి. వి. రిసీవర్లకు ముఖ్యంగా అవసరమైన కొన్ని విడి భాగాలు ఉత్పత్తి చేస్తున్నారని భారత విమాన బలాధిపతి ఏర్ చీఫ్ మార్షల్ ఒ. పి. మెహ్రా నిన్న యిక్కడ చెప్పారు.

ఆయన బెంగుళూరునుండి యిక్కడకు వచ్చారు. 1972—73 లో హెచ్. ఎ. ఎల్. లో ఉత్పత్తి రు. 79.09 కోట్లకు ఉత్పత్తి పెరిగిందని, రు. 4.76 కోట్లు లాభము వచ్చిందని ఆయన చెప్పారు. హెచ్. ఎ. ఎల్. 8 రకాల విమానాలను, హెలికాప్టర్లను ఉత్పత్తి చేసిందని, ఒక ప్రాంతంలో పైలట్లు 'ఆర్వో' విమానాలను నడపడానికి నిరాకరిస్తే అందుకు ఆ విమానాలనుగాని, హెచ్. ఎ. ఎల్. ను గాని నిందించవలసిన పని లేదని, ఎందుకంటే యితర ప్రాంతాలలో ఆర్వోలను పైలట్లు బాగానే నడుపుతున్నారని ఆయన అన్నారు. (స్వ. వి.)

గుంటకలు యువజన కాంగ్రెసు సమావేశం

గుంటకల్లు, ఆగస్టు 11: స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఇటీవల పట్టణ యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి మాజీ శాసనసభ్యుడు శ్రీ ఆర్. రామచంద్రగౌడు అధ్యక్షత వహించారు.

ఆంధ్రోద్యమంలో మరణించిన శ్రీ శ్రీనివాసులుసెట్టి ఆత్మశాంతికి సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించింది.

అమెరికాలో రొట్టెకు కటకట

వాషింగ్టన్, ఆగస్టు 11: ఈ యేడు సుఖమైన పంటలపై అమెరికా వ్యవసాయశాఖ కొత్త అంచనాలు వేయగా పాత అంచనాలలో చాలా తగ్గుదల కన్పించింది. గోధుమసంట అంచనాలో 3 కోటి బుషెల్స్ తగ్గింది. తత్కారణంగా రొట్టె ధర చాలా పెరగగలదని వచ్చే వేసవిలో రొట్టె కొరత తీవ్రంగా ఏర్పడగలదని అనుకొంటున్నారు.

ఆహారధాన్యాల ఎగుమతులపై కంట్రోల్లు విధించడం అవసరమేమో ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ధరలు మరీ పెరిగిపోతే కొనబోమని అమెరికానుంచి గోధుమ మొదలైన ఆహార ధాన్యాలు ఖరీదుచేసే దేశాలు చెబుతున్నట్లు వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ రిచర్డ్ బెల్ చెల్లడించారు.

ఏలేరు రిజర్వాయర్: కె. ఎల్. రావుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11: తూర్పుగోదావరి జిల్లాలో పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ, ప్రత్తిపాడు, తుని, తాలూకాలలో 1,24000 ఎకరాలకు నీటిని సరఫరా చేయగల ఏలేరు రిజర్వాయర్ నిర్మాణమును మంజూరు చేయవలసిదిగా కోరుతూ, పామర్రుకోట చెరకు ఉత్పత్తి దారులసంఘం కార్యదర్శి శ్రీ వి. సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తి దారుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. భాస్కరాచారి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. ఆర్. సంజీవరావు యిటీవల ఒక విజ్ఞాపన పత్రమును కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావుకు సమర్పించారు.

అవసరమైన చర్య తీసుకో బడుతుందని మంత్రి చెప్పారు.

నేడే చూడండి!
ఏవియమ్ ప్రొడక్షన్స్
పుట్టినిల్లు మెట్టినిల్లు
మహోన్నతమైన ఉత్తమ కుటుంబ చిత్రము
AVM PRODUCTIONS

నేడే చూడండి!
అంజలీ పిక్చర్స్ కంబైన్స్ వారి
భక్త తుకారాం
ఆర్టిస్టిక్ కలర్
నిర్మాత: బి. మధుసూదనరావు
దర్శకత్వం: ఆదినారాయణరావు
సంగీత దర్శకుడు: ఆర్. సుదర్శనం
లక్ష్మీ ఫిలిం

ఏమిటోయ్! ఇది అప్పడాల బండా...? అంటువాబిడి బంకా...??
మీరెప్పుడూ కాటువంట తిని వుంటారు! ఇది రష్యన్ పద్ధతిలో ఫ్రెంచి వంటకం! ఉమ్మకొరా రావాలియా!
ఎమ్. బాలయ్య సమర్పించు అమృతాభిషేక
నేరము శిక్ష
దర్శకత్వం: కె. విశ్వనాథ్
శ్రీ ఫిలిం

మురిపించే జంటలు అందించిన నవ్వులుపంటలు

ఆగస్టు 15 విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పల్లెటూరి బావ
దర్శకత్వం: ఎ. వి. సుబ్బారావు
నిర్మాత: కె. పుత్రగాత్మ

సంగీతం: తాతినేని చలపతిరావు
మాటలు: గుడిపాటి రాధాకృష్ణ
పాటలు: శ్రీశ్రీ, మీర్యస్ సెల్వరాజ్
ఆత్రేయ, వీరాయణదేవి, కొసరాజు, దాశరథి

విజయవాడ ... అలంకార్ థియేటర్, లీలా మహల్
రాజమండ్రి ... ఊర్వశి థియేటర్, కుమారి పిక్చర్ ప్యాలెస్
విజయనగరం ... యన్. సి. యస్. థియేటర్
తెనాలి ... సత్యనారాయణ టాకీసు
పార్వతీపురం ... పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
ఒంగోలు ... శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
అనంతపూర్ ... శ్రీ వెంకటేశ్వర టాకీసు
నంద్యాల ... కలీల్ పిక్చర్ ప్యాలెస్
గుంటూరు ... శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్, శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ ... మినర్వా టాకీసు, స్వప్న థియేటర్
భీమవరం ... శ్రీ వెంకట్రామా టాకీసు
గుడివాడ ... శరత్ టాకీసు
అమలాపురం ... శ్రీ వెంకటేశ్వర టాకీసు
చీరాల ... మోహన్ థియేటర్
కడప ... శ్రీ లక్ష్మీరంగపిక్చర్ ప్యాలెస్
వరంగల్ ... కాకతీయ పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం ... నవరంగ్ థియేటర్, దసపల్లా చిత్రాలయ
నెల్లూరు ... విజయ మహల్
ఏలూరు ... శ్రీకేసరి పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం ... శ్రీనివాస మహల్
తాడేపల్లిగూడెం ... రేంగి చిత్రమందిర్
చిలకలూరిపేట ... భాస్కర్ పిక్చర్ ప్యాలెస్
తిరుపతి ... ప్రతాప్ టాకీసు
మెహబూబ్ నగర్ ... నటరాజ్ థియేటర్
హైదరాబాద్ ... దీపక్ మహల్, రీగల్ టాకీసు
సికిందరాబాద్ ... అంజలి థియేటర్
మచిలీపట్టణం ... రాధిక థియేటర్
అనకాపల్లి ... శ్రీ పరమేశ్వరి ప్యాలెస్
పాలకొల్లు ... గజలక్ష్మి ప్యాలెస్
కర్నూలు ... వెరైటీ టాకీసు
బళ్లారి ... సంగం థియేటర్

(ఈనెల 14, 15 తేదీలలో మధ్యాహ్నం 3-45 నుండి 4-15 వరకు రేడియో సిలోన్‌లో "పల్లెటూరి బావ" సంగీత శబ్ద చిత్రం వినండి.)

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం ఆగస్టు 12, 1973

తృతీయ స్కంధము

(గ్రుత సంచిక తరువాయి)

49

సేదాత్మకంగా అనదాత్మకంగా గోచరిస్తున్న ప్రపంచం సర్వము, ఆ మహామాయా శక్తి పరమేశ్వరి కథనమై పరిభ్రమిస్తున్నది. ఆశక్తి లేనిదేది లేదు.!

జనమేజయ మహిజానీ! బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు, సూర్య చంద్రులు, అష్ట వసువులు అష్ట దిక్పాలకులు, కుమారస్వామి, గణాధిపతి ఆదిగాగల మహనీయ దేవతలందరు శక్తి సంయుక్తులయినందువల్లనే తమ తమ కృత్యాలన్ని యథావిధిగా నిర్వహిస్తున్నారు. కనక ఇక నీవా పరాశక్తి నెల్లప్పుడు హృదయాంతరాళంలో ప్రతిష్ఠించుకుని నిత్యల నిరంతర భక్తి ప్రపత్తులతో ధ్యానించవలసినది. ఇందువల్ల నీ కన్ని విధాల మేలు చేకూరగలదు. కలుషపరిహారి ఆ చల్లని తల్లి నర్చించి, ఎందరెందరో ఇహపర లోక సౌఖ్యాలన్ని చూరగొన్నారు. నీ వికి అదే విధంగా అఖండ భక్తి తాత్పర్యాలతో ఆ పరదేవత నారాధించి, అనన్య సామాన్యమయిన ఆనందావధి అందుకుని ధన్యుడవగుదువుగాక!

మహీనాథా! ఆ పరమేశ్వరి, మహిమా వైభవ మిట్టిదని అభివర్ణించగల సర్వ సమర్థు లెవ్వరున్నారు? మహాలక్ష్మి మహా సరస్వతి మహాకాళి స్వరూపాలలో విలసిల్లుతున్న ఆ బ్రహ్మాండ కారణ స్వరూపిణి మిక్కిలి కరుణార్ద్ర హృదయ. ఆ కృపాతరంగిణి నవిలేగా ఆరాధించవచ్చును. తన మంగళ నామదేయం రవంత ఉచ్చరించినంతలోనే ఆ కృపామయి సమస్త వాంఛితాలు క్షణంలోనే అనుగ్రహిస్తున్నది. తలపని తలంపుగానయినా, అస్పష్టంగా నయినా ఆ దేవి నామదేయం రవంత నోటిమండి వెలువడి నంతలోనే ఆ దయామయి నత్వరమే అదుకుని సంరక్షించి సకలాభీష్టాలు కూర్చిస్తున్నది.

జెబ్బులి, ఎలుగు మొదలయిన భూతుకన్నుగాల భీతివల్లనయినా, ఆ జగదంబిక బీజాక్షర మంత్రమయిన ఐకారం బిందురహితంగానయినా ఒక్కమా రుచ్చరించినంతలోనే ఆ భయాలన్ని పూర్తిగా తొలగిపోయి సకల మనోరథాలు శీఘ్రమే సిద్ధిస్తున్నది. దీనికి అత్యద్భుతమయిన తార్కాణ మొక్కటి లోకంలో అంతట సుప్రసిద్ధమయి వినవస్తున్నది. సత్యవ్రతుడన్న విప్ర కుమారు డొకడు నట్టి విరక్షర కుక్షి. అయినా ఆతడు ఒకప్పుడు నక వరాహం నోటినుండి వెలువడిన ఐకారం బిందుశూన్యంగానయినా ఒక్కమారు అనుకరించినంతలోనే ఆ కరుణామయి ఆతనిని కవి చక్రవర్తిగా రూపొందించినది! ఆ కృపా స్వరూపిణి అపార కరుణ కింతన్న వేరొక విచిత్ర దృష్టాంత మేమి ఉన్నది?

జనమేజయ మహీపతి ఆ పరమాద్భుత వృత్తాంతం విని "సత్యవతేయ మునీంద్రా! ఆ సత్యవ్రతుని వృత్తాంతం సమగ్రంగా ఆకళించుకోవలెనని ఎంతయినా ఉవ్విళ్లూరుతున్నాను. ఆ అరణ్య వరాహం నోటినుండి ఆ బీజాక్షర మేవిధంగా వెలువడినది? దాని వా సత్యవ్రతు డే తీరులో అనుకరించి, ఆ పరాశక్తి అపార కృప కర్హుడైనాడు? వా కిది అంతా అమూలాగ్రంగా, సాకల్యంగా వినిపించవలినది." అని వేడుకున్నాడు. ఆ అభ్యర్థన ఆకర్ణించి వ్యాసమహర్షి ఆనందపరవశుడై ఆ వృత్తాంతం విస్తరించాడు.

సత్యవ్రతుని అత్యద్భుత చరిత

జనమేజయ నరేంద్రా! నే నొకప్పుడు నవిత్రతీర్థ యాత్ర ప్రారంభించి,మునీంద్రులెక్కువగా నివసిస్తున్న నైమిశారణ్యంలో ప్రవేశించాను. అచ్చట రోమశు డాదిగాగల తపోనిధుల కెంతో భక్తితో ప్రణమిల్లి పుణ్య పురాణ కథ లాలకిస్తున్నాను. అదేతరుణంలో మహాముని జమదగ్ని ఆ తపోనిధుల నుద్దేశించి, "మహనీయులారా! హరిహరబ్రహ్మలు, అష్టదిక్పరిపాలకులు, మార్యచంద్రుని ఆదిగాగల అమర ప్రభువులలో ముఖ్యంగా అర్చించదగిన వారెవ్వరో నిస్సందేహంగా నిశ్చయించి నా కానతియవలసినది" అని అంజలి ఘటించి ప్రార్థించాడు. రోమశ మౌని ఆ ప్రశ్న ఆకర్ణించి అల్లన నవ్వి పరమాదర వీక్షణంతో ప్రసంగించాడు.

జమదగ్ని మహామునీ! శుభ వరంపర కోరిన వారెల్లప్పుడు అభయప్రదాయిని ఆ జగదంబిక వర్చించవలసి ఉన్నది. ఆ సింహ వాహన న్మరించినంతమాత్రంలోనే సర్వ శ్రేయాలు ప్రసాదిస్తున్నది. అమర ప్రవరులలో ఆ పరాశక్తి ఒక్కతె మాత్రమేతక్క వేరొక్క దెవ్వరు అంతటి సర్వ సమర్థులు లేరు! ఇందువల్ల మనుష్యులందరు సదా ఆ జగజ్జనయిత్రి నర్చింతురుగాక!

దీనికి తార్కాణంగా అత్యాశ్చర్యకరమయిన ఇలిపోక మొకటి వినవస్తున్నది. అది నీ కీప్పు డనుగ్రహిస్తున్నాను. అవహిత మనస్కుడవై ఆకర్ణించవలినదని.

కోసలదేశంలో దేవదత్తుడన్న భూసురోత్తముని కెంతకాలానికి సంతానభాగ్యం సమకూరలేదు. అందువల్ల ఆతడు మిక్కిలి దుఃఖించి, సుపుత్రప్రాప్తి అభిలషించి తమసా నది తీరంలో యజ్ఞ మొకటి ప్రారంభించాడు. అహో! ఏమి ఆ క్రతు వైభవము! దానికి వేద వేదాంగవేత్త సుహోత్రుడు బ్రహ్మగా, యాజ్ఞవల్క్య మౌనీంద్రుడు అధ్వర్యుడుగా, అమర పురోహితుడు బృహస్పతి హోతగా, ఆగమ తంత్రనిధి పైల మౌని ప్రస్తోతగా బద్ధ కంకణులై వ్యవహరించారు.

మహామహు డా గోభిల తపశ్శాలి ఉద్గాతగా ఘన దీక్ష స్వీకరించాడు. మిగిలిన వారా యాత్రక్రతు నిర్వహణలో ఋత్విజులయినారు. ఆ తరుణంలో సామవేత్త ఆ గోభిలమునిని సామవేదంలో సుప్రసిద్ధ మయిన రథంతరం సామం సప్త స్వరాలలోను గంభీరంగా ఎలుగెత్తి ఆలపిస్తూ సదస్సుల నానందాంబునిధిలో వోలలాడించాడు. అయితే ఆ సమయంలో ఆతనికి లోతుగా పూపిరి పీల్చుకోవలసిన అక్కర కలిగినది. అందువల్ల సప్త స్వరాలతోను మేళవించిన ఆ రథంతర సామ గానంలో స్వరభంగం వాటిల్లినది.

ఆ క్రతు యజమానుడు దేవదత్తు డది గమనించి మిక్కిలి కోపించి, "గోభిలతపస్వీ! సుపుత్రోత్పత్తికోసం చేసుప్రక్రమించిన క్రతువులో సామగానంలో స్వరభంగం కావించినీ విప్పుడు మిక్కిలి విఘ్నకర్త వయినావు; మూఢుడా! తిన్నగా పూపిరి కూడా పీల్చుకోలేక ఈవిధంగా అవస్వరంతో అంతరాయం కలిగించిన వినింక నే నేమనగలను!" అని ఎలుగెత్తి నిందించాడు. గోభిలమునిని ఆ దూషణ ఆలకించి నంతలోనే మరింతగా ఆగ్రహోగ్ని జ్వాలతో భగ్గుమని ప్రజ్వలించి "దేవదత్తా! ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రాణుల కెల్లరికి సర్వ సాధారణాలు! అవి మన్నిరంగా నిగ్రహించుకోగల వారెవ్వరున్నారు? ఇది గమనించక తప్పిద మేమి చేయని నన్ను అన్యాయంగా "మూఢా!" అనిదూషించి అవమానించావు! ఇందువల్ల నీ కిటువిమ్మట జన్మించబోతున్న తనయుడు పొట్ట పిల్చినా అక్షరం ముక్కలేవి నట్ట మూర్కుడయిపోవుగాక!" అని గొంతెత్తి శపించాడు.

ఆపైన మరికొన్ని క్షణాలలోనే దేవదత్తునికెంతయినా పశ్చాత్తాపం కలిగినది. కన్ను, మిన్ను కానక తాను మిక్కిలి తొందరపడి నోరు జారినట్టు గ్రహించుకుని ఆ మహర్షి చరణాలపై వాలి, వేడి వేడి కన్నీటిధారలతో అభిషేకిస్తూ, మాటిమాటికి అతిశయిస్తున్న దగ్గుత్తికతో తన అపరాధం మన్నించవలసినదని ప్రతిపరులుకున్నాడు.

"మహామునీ! గోభిలా! ఈ మాత్రం స్వల్ప మయిన అపరాధానికే నన్నింత దారుణంగా శపించవలెనా? అయ్యో! నట్టి మందమతి జన్మించినందువల్ల ప్రయోజనమేమి ఉన్నది? అంతకన్న సంతతి లేకపోయినా మేలే కదా! మందబుద్ధి ఎవ్వడయినా వాని కెచ్చట గౌరవార్హతలేదు! ఇక విద్రువునిమాట వేరుగా వక్కాణించవేల? విద్యాహీనుడు. మూఢ ద్విజుడు వళువు వలె, శూద్రునివలె కర్మ బాహ్యుడని ధర్మవేత్త లానతిస్తున్నారు గదా! విమూఢుడయిన విద్రువుని గౌరవిస్తున్న రాజ్యం నింద్యమై అవఖ్యాతి పాలవుతున్నది. దానిని విడిచి వేరొకచోటికి తొలగిపోవలెను. ఆ రాజ్యాధిపతి మిక్కిలి నింద్యుడు. తన రాజ్యంలో విద్యావిహీనుడయిన బ్రాహ్మణుడున్నయెడల ఆ నృపతి ఆతనిచేత నేల దున్నించి, నట్టి శూద్రుడుగా భావించవలెను.

"పితృకార్యం బ్రాహ్మణ భోక్త లేకుండా నయినా నిర్వహింపవచ్చును గాని, విద్యావిహీనుని మాత్రం భోక్తగా ఎన్నుకోరాదు! నట్టి జడుడయిన విద్రువు కెవ్వరు, ఏది ఏమాత్రము దానం చేయరాదు. అత్యవసరమయినప్పుడు ఆకలితీరునట్టుగా మాత్రమే అన్నపానాదులతో సంతృప్తి పొందించి, పంపించి వేయవలెను. వేపచెట్టు ఫల సంపత్తి నట్టి కాకులకు మాత్రమే ఉపయోగపడుతున్నట్టు, దుర్జనుల దౌశ్శీల్యం విద్యావిహీనులకే వినియోగపడుతున్నది."

"మునిసత్తమా! గోభిలా! నట్టి మూఢుడయిన కుమారు డుదయించిన ఎడల వానిని మా దేశ భూపతి మన్నించడు. ఆ యాదేవతల అర్చనాదులలో ఆతని కేమాత్రము అర్హతగాని, గౌరవంగాని సంప్రాప్తించనేరవు. ఆయా పైతృక క్రియలలో ఎవ్వరు అహ్వానించి గౌరవించరు! అయ్యో! ఆ విధంగా ఎందుకు కొరగాని కొడుకు పుట్టినందువల్ల నిరంతర దుఃఖమేగాని ఆనందమేమి ఉన్నది? మూఢుడయిన పుత్రుని పుట్టుకకన్న ఘోరాపదవేరొకటి ఏమి ఉన్నది? అంతకన్న మృత్యువయినా మేలే! కనక రవంత జాలిపడి నన్నీ నిరంతర దుఃఖసాగరంలోనుండి సముద్ధరించవలసినదని ప్రార్థియపడుతున్నాను. (సశేషం)

ఆంధ్రభారతినిఅమూల్య కావ్యకుసుమాలతో అర్చించిన కడపమండలకవులు

[1, 12 వదీలలో జరుగుతున్న కడపజిల్లా రచయితల సభలను పురస్కరించుకుని ప్రాసిన వ్యాసం]

కడప మండలము రాళ్ళసీమాక రత్నాలకు ప్రసిద్ధిగాంచినది. సంగీత సాహిత్యములీ ప్రాంతమున పరిమళముల వెదజల్లినవి. క్రీ. శ. 4 వ శతాబ్దమున పల్లవులు— చోళులు యీ ప్రాంతమును పాలించిరి. వారి తరువాత కాన్వకూటులు, వైదుంబులు, కాకతీయులు పరిపాలన సాగించిరి. క్రీ. శ. 1400 తర్వాత విజయనగరరాజుల యేలుబడిలోనికి వచ్చినది. పదునేడవ శతాబ్దమున కొంతకాలము పాలెగాండ్ర యాజమాన్యమున మండినది. వారిలో నుండి వచ్చిన మట్లిరాజులు ప్రసిద్ధులు. వీరిలో అనంతరాజు కాకుత్స విజయమను తెమగు ప్రబంధమును రచించినవాడు.

"ఈ సీమలో ప్రవహించే ప్రతి నదికి పాడుట కొక పాటగలదు. వినిపించుటకు ప్రతికొండ కొక కథ గలదు. కాని దురదృష్టవశమున అవి పాడలేవు, పలకలేవు. ఒకవేళ అవి వోరువిప్పి పలికినా ఆధునిక చరిత్రకారునికి వాని భాష తెలియదు. ఈ కొండలు, వదులే ప్రాచీన చారిత్రక సన్నివేశములకు ప్రతీకములు. అందులకే కడప ప్రాచీన చరిత్ర 'ముద్రవిప్పని పుస్తకమైనది' అను కల్బల్ విల్కీ మాటలు సత్యములు."

(కడపజిల్లా మాన్యుయల్ — జె. డి. బి. గ్రిబిత్ — 1875.)

ఆంధ్ర సరస్వతిని అమూల్య కావ్యాలంకారములతో భూషించిన అనేక కవులకు కాణాచి కడపమండలము. నవీన గుణనవాధునిక నాచన సోముడు జన్మించిన ఠీ మండలములోనే. అల్లసాని పెద్దనామాత్యునికి యీ మండల మందలి కోటప్ప గ్రామాధ్యనేకాగ్రహారములు దానముగా యివ్వబడినవి. ఈయన యిక్కడ జన్మించిన వాడనుటలో సంశయమున్నను యిక్కడ నివసించి యుండుననుట నిర్వివాదాంశము. విద్వత్కవిభూషణుడు, సంగీత సాహిత్య రహస్యనిధియగు రామరాజభూషణుడు యీ మండలమువాడు. రామాభ్యుదయ కర్త అయ్యలరాజ రామభద్రుడు, ఆంధ్ర కవయిత్రిగా సుప్రసిద్ధురాలైన మొల్ల యిచట పుట్టినవారే. వాగ్దేయ చక్రవర్తి తాళ్ళపాక అన్నమయ్య, సుభద్రా కళ్యాణ రచయిత్రి తాళ్ళపాక తిమ్మక్క, సంకీర్తనాచార్యుడు పెద తిరుమలయ్య, అష్టమహిషి కళ్యాణమను ప్రబంధమును రచించిన చిన్నన్న, పరమయోగి విలాసమును రచించిన తాళ్ళపాక తిరువేంగళనాథుడు యీ మండలమువారే. వెంకటాద్రి వేదాంతాలు విని మోసపోతున్న ప్రజానీకానికి నీతి మార్గము, ముక్తిపథము చూపించిన యోగి పుంగవులు వేమన, పిరబ్రహ్మంగార్లు, మహిమోపేతులు పలుగురాళ్ళపల్లె గోవిందయ్య, పోరుమామిళ్ళ ప్రాంతమందుండిన ఇందూరు అప్పయ్య ప్రసిద్ధులు. కవి చౌడప్ప పుట్టిన కుందవరం రాజంపేట తాలూకాలో వున్నది. మట్ల అనంతభూపాలుడు కాకుత్స విజయకరచింతకుంట కోదండరామకవి, కైవమాయన కవి, గుడిపాటి కోదండపతి యను కవి శృంగార రసమంజరి రచించెను. చింతలపల్లి నీరకాఘవ కవి, శ్రీధరమల్లె వేంకటస్వామి యీ ప్రాంతమువారే.

'ఆంధ్రవాల్మీకి' నానిలికొలను సుబ్బరాయ, 'కళాప్రపూర్ణ' జనమంచి శేషాద్రి శర్మ, నీరకవిశేఖరులు, రాణా ప్రతాపసింహ చరిత్ర కావ్యకర్తలు అయిన దుర్భా కరాజశేఖర శతావధాని, మహా సేనోదయమను ప్రౌఢ ప్రబంధమును రచించిన కొడవలూరు రామచంద్ర రాజు యీ మండలము వారే.

నిరాడంబర జీవితము, నిర్లిప్త చిత్తవృత్తి, నిర్మల ప్రవృత్తి, ముప్పిరిగొని మూర్తీభవించిన వైద్య విద్యుత్పండిత, సత్కవి నారు నాగనార్యులు డెబ్బదికిపైగా రసవత్కృతుల్ రచించిరి. వారి వలె అచ్చ తెనుగున కావ్యములను నిర్మించిన ఆధునికులు ఎందరో లేరు. వారు యిటవలనే కాలధర్మం చెందిరి. సహజ కవి ఉప్పలపాటి వెంకట నరసయ్య గ్రామాభిరాముడు రచించిన కీర్తిశేషులు. కావ్యోత్కృష్ట జనమంచి వేంకట సుబ్రహ్మణ్యశర్మగారు ఎన్నో కావ్యములను పరిష్కరించుటయేగాక పెక్కు రచనలుచేసి యిటవలనే దివంగతులయిరి. పెద్దన కవితాధారను పోలిన చారిత్రక కావ్య నిర్మాతలు కవిరాజ కొండూరి వరసింహాచార్యులు వారు మొప్పనే కన్నుమూసిరి.

ఇక మన మధ్యమండి విశిష్ట సాహితీవేత్తలుగ— కవీశ్వరులుగ విఖ్యాతులైన వారిని కొందరిని పేర్కొంటాము.

"జగము లున్నంత వరకెల్ల జనులు చదివి తనియు'వటు శిథరతముగు రచించిన మహాకవి గడియారం వేంకటశేషశాస్త్రిగారు. వారి 'రఘునాథీయము' అధునిక చారిత్రక కావ్యములలో అగ్రగణి.

బహుభాషాకోవిదులై— శతాధిక గ్రంథ నిర్మాతలై, సంగీత సాహిత్య కళానిధులై సర్వంకష ప్రజ్ఞాధురీణులై, గంగాధురీణవక్త్రులనిధులై వెలుగుచున్న శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులను భారతప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదంతో సత్కరించింది. వారి రసవత్కృతి, బృహద్రచనము అగు 'పండరీ భాగవతము' యిటీవల ప్రచురితమై నది.

కడప మండలము అవధానుల కెందరికో ఆటపట్టు. కవిగా, పండితులుగా యశస్సు గడించిన అవధాన చంద్రశేఖర శర్మ అవధాన విద్యా విశ్వాంతులు. అవధాని శిరోమణియై యావద్భారత ఖ్యాతిని గడించినవారు శ్రీ సి. వి. సుబ్బన్న శతావధానిగారు. యువకులైనను, ప్రతిభలో, అవధాన ప్రక్రియా పాండిత్యపటిమలో మేటియనిపించు కొన్నవారు వరాల రామారెడ్డి శతావధాని. వీరందరు యీ మండలము వారే.

'కవిరాజహంస', పాలా వెంకట సుబ్బయ్యగారు ఏబదికి మించిన రచనలు చేసినవారు. వంగీపురం వేంకటశేషాచార్యులు, మేడవరం సత్యనారాయణశాస్త్రి, కీ. శే. జంగా నృసింహశాస్త్రి, వెల్లాల శేషాద్రి శర్మ, భూరపురి సుబ్రహ్మణ్య సోదరులు, మైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యం, పల్లె వేంకటరెడ్డి ముప్పగురు వారు ఆంధ్ర పండితకవులు. రాచమల్లు భైరవకొండారెడ్డి, మీగడ వరసింహారెడ్డి, ఎర్రగుంట్ల సుబ్బారావు, కీ. శే. హంసీరాయని సుబ్బారావు అటు హాలమును యిటు కలముమీద సమర్థవంతముగా పాగిస్తున్నవారు. పెక్కు షేక్స్పియర్ నాటకము లనువదించిన కవులు నటులు అయిన వెల్లాల ఉమాజాన్సి సుహేశ్వరరావు, ఉత్తమ నాటక రచయితలైన ఒంటెల పిల్లేశ్వర్, పి. వాసుదేవరెడ్డి, మంద్వాల శ్రీనివాసులు యిక్కడివారే. జలాల్ నామా ఖురుజ్ నామా వంటి ప్రాడకావ్యనిర్మాత షేక్ ఖుదన్ సాహెబ్‌గారు. కవిగా, గాయకుడుగా యావదాంధ్ర కీర్తి నందుకొన్నవాడు యస్. రాజప్రకవి.

గిరిజా కళ్యాణ రచయిత్రి శ్రీమతి గంటి కృష్ణవేణమ్మ. అగ్నిపిణ, గాంధి ప్రస్థానము రచించిన విదుషీమణి శ్రీమతి పుట్టపర్తి కనకమ్మగారు.

అభ్యుదయరచయితగా, ఆవేశ కవితానిధిగా పేరందుకొన్న గజ్జెల మల్లారెడ్డి, ప్రాచీన ఆధునిక కవితా ప్రక్రియలో పేరందుకొన్న వై. సి. వి. రెడ్డి, విఖ్యాత విమర్శకులు రాచమల్లు రామచంద్రారెడ్డి కడపజిల్లా వారే. కథానికా రచయితలు తులసీకృష్ణ, తేలు విశ్వనాథరెడ్డి, సాదుం జయరామ్, కీ. శే. నాదముని రాజ ప్రసిద్ధులు.

విశ్వవిద్యాలయాచార్యులై, పరిశోధనలు చేయుచున్న డా. జీరెడ్డి చెన్నారెడ్డి గారు, కడప ప్రభుత్వ కళాశాల ఆంధ్రశాఖాధ్యక్షులు శ్రీ అంగటి నరసింహంగారు పెక్కు రచనలు చేసినవారు.

ఇంకా టుందరో సాహిత్యసేవావ్రతులు, రచయితలు వున్నారు. పై పేర్కొన్నవారు కొందరే. నాకు తెలిసినవారిని మాత్రం వ్రాశాను. సమగ్ర చరిత్ర వ్రాయుట అవసరం.

ఈ వేలో జరుగనున్న కడపజిల్లా రచయితల సభలు రచయితలకు మాతనోత్తేజ కల్గించగలవని ఆశిస్తున్నాను.

జానమద్ది హనుమచ్ఛాస్త్రి

కొత్త కోణం

వెంకటేశ్వర కాన్వెంట్లు, గోవిందా నర్సరీలు—రోడ్డుకి పది వేస్తున్న రోజులివి. ఎక్కడచూసినా చిన్నపిల్లలకి స్కూల్లే. వాటిని ప్రోత్సహిస్తున్న పెద్దలే. వీరందరి హృదయాలలో పడి అసలు పసివాళ్ల అవసరాలు దెబ్బతినిపోతున్నాయా అన్న భయం నిజమైన విద్యావేత్తలని వేధిస్తూనేవుంది. కాలేజీల్లో సీట్లకోసం కుస్తీపట్లు అనుకుంటే యీపసివాళ్లను చేర్చడంకోసం—ప్రతి కొత్తస్కూలు ముందూ బారులు తీర్చి—క్యూలే. వీటి ఆకర్షణలు ఏమిటి? ఆంగ్లంలో విద్యాబోధన? 'మూడేళ్లు గట్టిగా నిండలేదు— మావాడు జాకెండేజిల్ చెప్తాడు. ఏఫర్ ఏబిల్ చెప్పేస్తాడు. ఇంగ్లీషులో తిట్టేస్తాడు' అని చాలా మురిసి పోతూంటారు తల్లి తండ్రులు.

తొలి సంవత్సరాలు అమూల్యమైనవి

ఫ్రాయిడ్‌కాలంనుంచి—పసివాళ్ల జీవితంలో తొలి సంవత్సరాలు చాలా అమూల్యమైనవి. వాటిమీద ఆధారపడే వాళ్ల భవిష్యత్తు వుంటుంది అని నమ్మేవాళ్లం. జెస్సూట్స్ అయితే తొలి 'ఏడు సంవత్సరాలు పిల్లవాడిని వుంచుకోకల్గితే—వాడు జీవితాంతం మనవాడే' అని చాలా గర్వంగా చెప్పేవాళ్ల. కాని మానవిక శాస్త్రంలో పరిశోధన ఫలితంగా యీ ఏడు సంవత్సరాల కాల పరిమితి మూడు నాలుక్కి దిగింది. మనస్సుని ఉత్తేజితం చేసే వాతావరణం కనుక పసివానికి సృష్టించినట్టయితే—వాడు తెలివైన వాడుగా రూపొందే

అవకాశాలు ఎక్కువ అని మానసిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. మంచి తల్లి తండ్రులు. ఆదర్శవంతమైన వారు—తమ పిల్లలకి కొనగలిగినన్ని బొమ్మలు కొనడం కాదు ప్రధానం. ఆడుకుందుకు వస్తువులు, వినడానికి చప్పుళ్లు, చూడ్డానికి వస్తువులు సమకూరుస్తే చాలు. పిల్లలతో ఎక్కువగా మాట్లాడుతూ వుంటే చాలు అన్నారు. అంతే కాదు. ఇంగ్లండులో యీ పసివాళ్ల ప్రాథమిక అవసరాలకు అనుగైన విద్యావిధానాల గురించి చర్చిస్తూ 'తొలి సంవత్సరాలలో తల్లినుండి బిడ్డను దూరం చేయడం తగదు. అర్థదినం కూడా అమె కనిపించకుండా వుండడం తగదు' అని హెచ్చరించారు. ఎందుకంటే పసివాని మానసిక పురోభివృద్ధికి తల్లే ముఖ్యం అని.

నమ్మకాన్ని త్రోసిరాజన్న శాస్త్రజ్ఞుడు

కాని ఈ నమ్మకాన్ని కూడా కాదని తన పరిశోధన ద్వారా జరోమ్ కగన్ అనే మానసిక శాస్త్రజ్ఞుడు నిరూపిస్తున్నాడు. ఈయన హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసిన వ్యక్తి. గోటి మేలలో ఒక మారుమూల నున్న సాన్‌మార్కోస్ అనే పల్లెలో వీరు పరిశోధనలు చేశారు. ఈ పల్లెలో ఎవరూ ప్రాయిడ్‌నిగాని జెస్సూట్స్‌ని గాని పట్టించుకున్నట్టు లేదుట! ఇక్కడ పసివాళ్ల తొలిసంవత్సరాలు పోయిగా గుడిసెల్లో గడిపేస్తున్నారు. అదేనా విశాలమైనవీ—పెద్దగారీ వెలుతురూ వున్నవీకావు. చాలా చిన్నవి. తల్లితండ్రులు పిల్లలని నిర్లక్ష్యం చేయరు—ఆహారం విషయంలో, పరిశుభ్రత విషయంలో. కాని మిగిలిన మానసికారోగ్యం విషయం వారికసలు తెలియదు. పిల్లలకి మనస్సులు ఎదగాలంటే ఉత్తేజపరిచే వాతావరణం కావాలని వారనుకోలేదు. కావలసిన తిండి పెట్టి వారిని వదిలి పెట్టేశారు. పెద్ద వట్టించుకోనేలేదు కాని మనలో చిన్నవాడు యింటికి రాజు. వాడి మాటకి జేజేలు కొట్టుతాం. వాడి తొలి అడుగుకి బ్రహ్మరథం పడతాం. వాడి ప్రతికదలికా మన కార్యంగా భావిస్తాం. పాక్‌మార్కోస్ వాసులకిలేం లేవు!

పిల్లలమీద పరిశోధన

ఈ పిల్లలమీద పరిశోధన ప్రారంభించారు కగన్. వీరికి మూడు సంవత్సరాల వయస్సప్పుడు చూస్తే అమెరికన్ మధ్యతరగతి పిల్లలకంటే తెలివిలో, ఆరోగ్యంలో గ్రహింపులో—చాలాతక్కువగా వున్నారట్లలరేలేక, చాలా నెమ్మదిగా వున్నారు. అదే వయస్సు చిన్నపిల్లలు ఎక్కడేనా చాలా చెలాకీగా గోలగా వుంటారు కదా. సాన్‌మార్కోస్ పిల్లల్లో అదేంలేదు. నిజానికి శాస్త్రజ్ఞులు వీరు మానసిక రోగులుగా, రిటార్డెడ్ పిల్లలుగా తయారు అవుతారని వూహించడం—సహజం. ఎందుకంటే చిన్న వయస్సులో వారటువంటి వాతావరణం మధ్య ఎదిగారు. కాని వింతేమిటంటె—అదే పిల్లలని పదిసదకొండు సంవత్సరాలవయస్సులో పరీక్షించారు కగన్. వీరు మానసికంగా వెనుకబడి, నిరుత్సాహంతోనిండి వీరనంగా వుంటారని వూహించారు. ప్రొఫెసరు గారి అంచనా తారుమారైంది. ఆపిల్లలు— చాలా తెలివిమీరారు. వారి వాతావరణాన్ని ఎదుర్కోకల్గడమే కాకుండా అన్నివసతులూ వుండి మంచి వాతావరణంలో పెరిగినమెకిను పిల్లలకంటే ఎక్కువ ఉపజ్ఞాన ప్రదర్శించారట—పరిశోధన కోసం యిచ్చిన పరీక్షల్లో వూహాశక్తికీ, జ్ఞాపకశక్తికీ,ఆలోచనా శక్తికీ పని కల్పించే పరీక్షల్లో—అందరినీ మించి సోయారట యీ పిల్లలు. మాటల్లోనూ చేతల్లోనూ కూడా యీ "నరైన వాతావరణం లేమి"లో పుట్టిన వీరు— ఆవాతావరణపు ప్రభావాన్నే చూపకపోవడం ఆశ్చర్యపరిచిందట. దీనికి కారణం ఏమిటి? అంటే ఈ పిల్లలు మామూలు పిల్లలతో సరిసమానంగా రాగల్గారంటే—అలాపెరిగి రాడానికి వారికి స్వేచ్ఛ వుంది. సాన్‌మార్కోస్ బాలుడికి ఏవిధమైన ఆటంకాలూ లేదు. కావాలంటే వాడు తనిష్టమైనట్టు ఆలోచించకలడు. మెదడుకి పని చెప్పకలడు. శాస్త్రప్రకారం వాడికొక 'పట్టా' లేదు. "మనం ముఖ్యం అనుకుంటున్న మన్నీ అనవసరపు ఒత్తిడులనుతెచ్చి కుర్రవాళ్ల మేధానంపద పెంపొందడానికి ప్రతిబంధకాలుగా వుంటున్నాయి. అవి లేకపోవడం వల్ల పిల్లవాడి మెదడు పదునుతగ్గకపోయిగా స్వేచ్ఛగా ఎదిగింది" అంటున్నారు ప్రొఫెసరుగారు.

కృత్రిమ విలువలు పెంపొందించే విద్యావిధానాలు

పిల్లలపెంపకంలో కొత్త పోకడలువచ్చినప్పుడు ఫాషనయే యీ రోజుల్లో కృత్రిమ విలువలు పెంపొందించే విద్యావిధానాలు విద్యాసంస్థలు పుట్టుకొచ్చుల్లా తలెత్తుతున్నాయి. వాటి వెనుక పిల్లల భవిష్యత్తుపై అభిమానమా? ధనసంపాదనా? వున్నది అని తేల్చుకుందుకు సమయం యిదని ప్రొఫెసరు జెరోమ్ కగన్ గారి పరిశోధన చెప్పి చెప్తోంది.



"శతమానంభవతి": రాష్ట్రపతి శ్రీ వరాహగిరి వెంకటగిరికి ఈ 10 వ తేదీన 79 నిండ్లు నిండాయి. శ్రీ గిరి ప్రకటనలతో నిండివున్న ఒక పత్రికను చూస్తున్న ఈ చిత్రం ఇటీవలే తీసినట్టిది.

తల నొప్పా?
బలీయమైన
మరియు విశ్వసనీయమైన
అనాసిన్
సత్వర నివారణ కల్గిస్తుంది

"నాకు తలనొప్పి వచ్చినప్పుడు అనాసిన్ నాకు ఎంతో సహాయపడుతుంది. ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను". అని అంటున్నారు శ్రీరిక అందం తండ్రి కృహిణి శ్రీమతి కె. జి. గణపతి.

బలీయమైనది: అనాసిన్‌లో నవీనరకమంతటా ఎక్కువ మంది డాక్టర్లు నిశ్చారమ లేకే పూర్తా నివారక పదార్థాలు రాశా ఉన్నాయి. అనాసిన్ నొప్పినుంచి సత్వర నివారణ కల్గిస్తుంది.

విశ్వసనీయమైనది: శ్రీమతి కె. జి. గణపతి లాంటి అక్షలారి వ్రజలు అనాసిన్‌కే తమ్ముకున్నారు. ఆది డాక్టరు అన్నే నుంచుల మిశ్రమం కలే ఎంతో విశ్వసనీయమైనది.

అలజడులు మరియు పూర్ణం వల్ల కలుగు నొప్పులకి, తలనొప్పి, పళ్ళు నొప్పి కండరాల నొప్పులకి మరియు వంటి నొప్పికి కూడా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
కూడదేవుడు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారణి
Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

ఆంధ్ర క్రీడారత్నాలు:

టంగుటూరి రామారావు

ఇటీవల రోజులో అంతర్జాతీయ టెన్నీసు రంగమునమర్మజ్ఞులైన నటులనాళ్లుగా గుర్తింపు పొందిన తనిళనాడు యువకులు అమృతరాజు సోదరులను తీర్చిదిద్దిన ఖ్యాతి ఆంధ్ర క్రీడాకారుడు కీ. శే. టంగుటూరి అచ్యుత రామారావుగారికే లభిస్తుంది.

రామారావు 1914 ఆగస్టు 20 న రాజమండ్రిలో జన్మించారు. తండ్రిపేరు శ్రీరాములు. టంగుటూరు సూర్యకుమారి వీరి చెల్లెలు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంగారు వీరికి పెదనాన్న అవుతారు.

రామారావుగారు రాజమండ్రి వీరేశలింగం గారి హితకారిణి హైస్కూల్ విద్యార్థిగా వుండగాను, తర్వాత ఫుట్‌బాల్, బాలీ బాడ్మింటన్ ఆటలలోను, ఎథిలేట్‌గానూ మంచి పేరు సంపాదించారు. ఫుట్‌బాల్ ఆటనానిగా మంచి పేరు గడించుకొన్నప్పటికీ ఫుట్‌బాల్ రంగంనుంచి తమ 23 వ ఏట తప్పుకొని బాల్‌బాడ్మింటన్

నేటి ఫలితాలు

12-8-1973 ఆదివారం మొదల

18-8-1973 శనివారం వరకు

మేషం:— (అశ్వి, భర, కృ. 1 పా):

మీకు మునుముందు ఉపయోగించ గల పరిచయాలు యేర్పడతాయి. బంధువులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలు తెల్సుకొంటారు. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం అభివృద్ధి అగును. పెట్టుబడులు కలసివస్తాయి. (ప్రయాణాలు అనుకూలం గా ఉంటాయి. వారం మధ్యలో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలు తెల్సుకొంటారు. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం అభివృద్ధి అగును. పెట్టుబడులు కలసివస్తాయి. (ప్రయాణాలు అనుకూలంగ